
RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 231 ISSUE NO : 231 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | మంగళవారం, మార్చి,10, 2026 Tuesday, March,10, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



## స్పీకర్ తొలగింపు తీర్మానంపై చర్చ లేకుండానే సభ వాయిదా..

### ప్రతిపక్షాల తీరుపై ఫైర్

న్యూఢిల్లీ, మార్చి9 :భారత పార్లమెంట్ లోని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ను పదవి నుంచి తొలగించాలని ప్రతిపక్షాలు ఇచ్చిన తీర్మానం ఇచ్చిన విషయం తెలిసిందే. గత బడ్జెట్ సమావేశాల చివర్లో ఈ పరిణామం చోటు చేసుకొగా.. ఈ రోజు నుంచి రెండో విడత సెషన్స్ ప్రారంభం అయ్యాయి. ప్రతి పక్షాల తీరుపై అసహనం వ్యక్తం చేసిన స్పీకర్.. తనపై పెట్టిన అవిశ్వాస తీర్మానం తేలే వరకు ఆ కుర్చీలో కూర్చునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ క్రమంలో రెండో సెషన్ ప్రారంభం అయిన ఈ సోమవారం కూడా స్పీకర్ అవిశ్వాసంపై చర్చ సాధ్యపడలేదు. పశ్చిమాసియా సంక్షో భంపై తక్షణమే చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు సభలో నిరంతరాయంగా ఆందోళనలు చేపట్టారు. పలుమార్లు వాయిదాల అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు సభ ప్రారంభమైనా, విపక్ష సభ్యుల నినాదాల హోరు తగ్గకపోవడంతో సభలో గందరగోళం నెలకొంది. తనపై అవిశ్వాస తీర్మానం పెండింగ్‌లో ఉన్నందున, నిబంధనల ప్రకారం స్పీకర్ ఓం బిర్లా నేడు సభా పీఠంపై కూర్చోలేదు.



## గచ్చిబౌలి స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో పునర్నిర్మించాలి

- మెగా ఈవెంట్లలో పతకాలు సాధించడమే లక్ష్యమన్న సీఎం
- యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీని సిద్ధం చేయాలని ఆదేశం
- ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేలా ఉండాలన్న రేవంత్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణను అంతర్జాతీయ క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక అడుగులు వేశారు. ఒలింపిక్స్ వంటి మెగా ఈవెంట్లలో రాష్ట్ర క్రీడాకారులు పతకాలు సాధించడమే ధ్యేయంగా 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో క్రీడాశాఖపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం భవిష్యత్తు ప్రణాళికలను ఖరారు చేశారు. ప్రధానంగా గచ్చిబౌలి స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో పునర్నిర్మిం చాలని సీఎం సూచించారు. అక్కడ ఇండోర్, అవుట్‌డో ర్ స్టేడియాలతో పాటు యూనివర్సిటీ కాంప్లెక్స్, అత్యాధునిక హాస్టల్ భవనాలు, వివిధ క్రీడల శిక్షణా కేంద్రాలను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దీనికి సంబంధించి పలు ఆర్కిటెక్చర్ నమూనాలను పరిశీలించిన ఆయన, భవిష్యత్తులో ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా మౌలిక సదుపాయాలు ఉండాలని స్పష్టం చేశారు. కేవలం గచ్చిబౌలి మాత్రమే కాకుండా, హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం, కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియాలను కూడా ఆధునికీకరించాలని నిర్ణయించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొ న్నారు. తెలంగాణ క్రీడాకారుల ప్రతిభను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే ఈ స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం వెల్లడించింది.



## రాహుల్ బంధు కింద రేవంత్ రెడ్డి రూ.1000 కోట్లు పంపిస్తున్నారు

- కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదన్న కేటీఆర్
- ఇప్పుడు కోతల సమయం వచ్చినా రైతుబంధు పడలేదన్న కేటీఆర్
- రుణమాఫీ చేశానని అనుకుంటున్నానని రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరమని వ్యాఖ్య

**రాజన్న సిరిసిల్ల,తెలంగాణ దిశ :** 'రాహుల్ బంధు' పథకం కింద ప్రతి సంవత్సరం రూ.1000 కోట్లు ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సిరిసిల్లలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదని, కానీ ఇప్పుడు కోతల సమయం వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం వేయలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో రైతుబంధును నిలిపివేసి 'రాహుల్ బంధు' పేరుతో కొత్త పథకం తెచ్చారని ఎద్దేవా చేశారు. తన పదవిని కాపాడు కోవడం కోసం రేవంత్ రాహుల్ బంధు పథకం కింద గాంధీ కుటుంబానికి వెయ్యి కోట్ల రూపాయలు ఇస్తున్నాడని ఆరోపిం చారు. అందుకే కేసీఆర్ ముందే చెప్పారని, ఆలోచించి జాగ్రత్త గా ఓటు వేయాలని సూచించారని తెలిపారు. రేవంత్ రెడ్డి మూడుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారని విమర్శించారు."నేను రుణమాఫీ చేశానని అనుకుంటున్నా, రైతుబంధు వేశానని అనుకుంటున్నా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల అన్నారని, అసలు ఆయన ముఖ్యమంత్రేనా అని నిలదీశారు.



## చమురు ధరలతో మార్కెట్ల కుదేలు

### రూపాయి విలువ పడడంతె దేశీయ మార్కెట్లపై ప్రభావం

న్యూఢిల్లీ, మార్చి9 :పశ్చిమాసియాలోని ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు భగ్గుమంటున్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర వంద డాలర్లు దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారు అయిన భారత్‌పై తీవ్ర ప్రభావం పడుతుందనే అంచనాలు మదుపర్లను కలవరపెడుతున్నాయి. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లు తీవ్ర ఒత్తిడిలో ఉండడం, డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి భారీగా పతనమవడం దేశీయ సూచీలపై నెగిటివ్ ప్రభావం చూపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాల్లో కదలాడుతున్నాయి. గత సెషన్ ముగింపు (78,918)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 2000 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత పతనమైంది. మరో ఆరు వందల పాయింట్లు కిందకు వెళ్లింది.

**నిజామాబాద్,తెలంగాణ దిశ:** ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ గాలిలో కలిసింది. అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ అభాసుపాలయ్యింది. రెండున్నరేండ్లు గడుస్తున్నా నోటిఫికేషన్లు ఎండమావిగా మారాయని మాజీమంత్రి,, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. వీటన్నటిపైనా వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఎంగడతామని అన్నారు. ఉద్యోగాల కల్పన, హామీలను నిలదీస్తామని అన్నారు. అయితే సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం సిద్దంగా లేదని అర్థం అవుతోందన్నారు. నిరుద్యోగులు రెండున్నరేండ్లుగా కండ్లుకాయలు కాసేలా ఎదురుచూసినా ఫలితం లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం తమను నమ్మించి మోసం చేసిందంటూ నిరుద్యోగులు నిరసనలు వ్యక్తం చేస్తున్నా, ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు. హామీ మేరకు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలని వేముల డిమాండ్ చేశారు. ఇదిలావుంటే పోలీస్‌శాఖలో తక్షణమే 20 వేల పోస్టులతో ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని 'పోలీస్ ఉద్యోగాల నిరుద్యోగ జేఏసీ' డిమాండ్ చేస్తున్నది. భారీగా నిరసలకు పిలుపునిచ్చింది. భారీ ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్‌ను ఇప్పటికే ఆవిష్కరించింది. వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని, వయోపరిమితిని 35 ఏండ్లకు పెంచాలని, జీవో 46ను రద్దు చేయాలని, లాంగ్‌జంప్‌ను 3.8 మీటర్లకు తగ్గించాలనే ప్రధాన డిమాండ్లతో నిరసన చేపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పోలీస్ ఉద్యోగార్థులకు అలవిగాని హామీలు ఇచ్చిందని, తీరా అధికారంలోకి వచ్చాక తమను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇదిలావుంటే ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్‌ల కోసం కర్ణాటక తరహాలో ఉద్యమిస్తామని నిరుద్యోగులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. జనరల్ ఉద్యోగాలకు తక్షణం నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 'తెలంగాణ నిరుద్యోగ జేఏసీ' ఆధ్వర్యంలో 13న నిరుద్యోగ మార్చ్ నిర్వహించనున్నారు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం విఫలమైనందున నిరుద్యోగ మార్చ్‌కు భారీగా నిరుద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు.



## నిరుద్యోగులను మోసగించిన ప్రభుత్వం

### ఉద్యోగ నోటిఫికేషన్లపై హామీలకు దిక్కేది అసెంబ్లీలో అన్ని సమస్యలపైనా నిలదీస్తాం బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత రెడ్డి

## మావోయిస్టులు ప్రజల్లోకి రావడం శుభపరిణామం

### తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** రాజకీయాలపై తెలంగాణ కాంగ్రెస్అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయాలు కలుషితం అవుతున్నాయి. కొందరు రాజకీయ నేతలు ధనార్జనపైనే దృష్టిపెడుతున్నారు. రాజకీయాల్లో ప్రక్షాళన అవసరం. ఇలాంటి పరిస్థితుల్లో మావోయిస్టులు ప్రజల్లోకి రావడం శుభపరిణామం. దేశంలో కాంగ్రెస్ సోషల్ సెక్యూలర్ పార్టీ. ప్రజా సేవ కోసం కాంగ్రెస్‌లో చేరాలనుకునే వారికి తప్పకుండా ఆహ్వానిస్తాం' అని మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా, రెండ్రోజుల క్రితమే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో దాదాపు 130 మంది మావోయిస్టులు ఆయుధాల తో లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో స్టేట్ కమిటీకి చెందిన వారు ముగ్గురు, డివిజనల్ కమిటీకి చెందిన10మంది, 40మంది ఏరియా కమిటీ సభ్యులు ఉన్నారు. అలాగే 70 మంది మావోయిస్టు పార్టీ సభ్యులు ఉన్నట్లు డీజీపీ వివరించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన సూచన మేరకు మావోయిస్టులు లొంగిపోతున్నట్లు తెలిపారు.



## ఆడబిడ్డల కన్నీళ్లు మీకు మంచిది కాదు

### ప్రభుత్వానికి కవిత వార్నింగ్

**ఖమ్మం,తెలంగాణ దిశ :**ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతల బాధి తులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. ఇళ్లు కోల్పోయి కన్నీరు పెట్టుకుంటున్న మహిళలను చూసి ఆమె చలించిపోయారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఆడబిడ్డల దుఃఖం, వారి కన్నీళ్లు ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు. "నేను టూరిస్ట్‌ను కాదు. మీ సమస్యకు పరిష్కారం చూపేవరకూ ఇక్కడే ఉండి పోరాడతా" అని కవిత బాధితులకు భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్, మంత్రులు తక్షణమే వెలుగుమట్లకు వచ్చి బాధితులతో మాట్లాడి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. పేదల ఇళ్లపై బుల్డోజర్లు పంపడం అన్యాయమని మండిపడ్డారు. కొన్ని రాజకీయ పార్టీలు ఈ దుఃఖాన్ని కూడా రాజకీయం కోసం వాడుకుంటున్నాయని ఆమె ఆరోపించారు.గతంలో బీఆర్ఎస్ వాళ్లు కూడా ఇళ్లు కూల్చడానికి ప్రయత్నాలు చేశారని కవిత అన్నారు. ఎక్కడైతే ఇళ్లు కూల్చివేశారో అక్కడే తిరిగి స్థలాలు ఇచ్చి, ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు, సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికేంత వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని కవిత స్పష్టం చేశారు.



## 40 డిగ్రీలు దాటేసిన ఎండలు

**ఖమ్మం,తెలంగాణ దిశ :** తెలంగాణలో భానుడు నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతున్నాయి. నేడు కూడా పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరుకుంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఈ ఏడాది ఎండలు మండిపోతాయని.. వడ గాలులు వీచే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంటు న్నారు. తెలంగాణలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మార్చి మెదటి వారంలోనే నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. భానుడి భగభగలు, తీవ్ర ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతు న్నారు. ఉదయం 8 గంటల నుంచే సూర్యుడు సుర్రుమంటు న్నాడు. పది తర్వాత రోడ్లపైకి రావాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. నేడు (మార్చి 8) హైదరాబాద్ నగరంలో పాటుచాలా జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని భారత వాతావరణ శాఖ వెల్లడించిం ది. ఉష్ణోగ్రతలు 40డిగ్రీలు దాటుతాయని చెప్పారు. ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గరిష్ట ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 40 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు నమోదయ్యే ఛాన్స్ ఉందని జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

# ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

## - సామాజిక కార్యకర్త ఆకుల సతీష్

**కుత్బుల్లాపూర్, మార్చి 09, (తెలంగాణ దిశ)** :ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ కోరారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఈ మేరకు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. నిజాంపేట్ గ్రామంలో ప్రభుత్వ భూములు మరియు మేడ్చల్ పెద్ద చెరువులో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నిజాంపేట్ లోని సర్వే నెంబర్ 233/22, 23, 24, 25, 26, 27 లో దాదాపు 13 ఎకరాల లావణ్య పట్టా ప్రభుత్వ భూమి ఖాళీగా ఉండటాన్ని కొంతమంది అక్రమంగా వినియోగిస్తూ చిన్నచిన్న షాపులు నిర్మించడంతో పాటు, ప్రభుత్వ అనుమతులు లేకుండా వెంచర్లు చేసి అమ్మకాలు చేస్తున్నారని ఆరోపించారు. సుమారు 200 కోట్ల విలువైన ఈ భూమిని అధికార పార్టీ నేతల సహకారంతో ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ భూమిని తక్షణమే ఫెన్సింగ్ వేసి రక్షించాలని, ప్రజలకు ఉపయోగపడే విధంగా మినీ స్టేడియం కోసం కేటాయించాలని కోరారు. అలాగే నిజాంపేట్‌లోని సర్వే నెంబర్ 109, శ్రీనివాస్ నగర్ కాలనీలో దాదాపు 7.30 ఎకరాల ప్రభుత్వ ఖాళీ భూమిని 2003లో తప్పుడు రాజకీయ సఫర్ కోటా కింద ఎన్‌ఓసీ పొందినట్లు చూపించి కొంతమంది అక్రమంగా కబ్జా చేసి ప్లాట్లు చేసి అమ్మకాలు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపి తప్పుడు పత్రాలతో ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఇదే సందర్భంలో మేడ్చల్ గ్రామంలోని పెద్ద చెరువులో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కూడా ఆకుల సతీష్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 879, 881 పరిధిలో బఫర్ జోన్‌లో విల్లాలు, కాంపౌండ్ వాల్, షెడ్లు నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ నిర్మాణాలు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సంబంధించిన పెట్టుబడులతో ఉన్న శ్రేయస్ లైఫ్ స్పేసెస్ కన్స్ట్రక్షన్ సంస్థ ద్వారా చేపడుతున్నట్లు ఆరోపించారు. 2022లో ఎఫ్‌టిఎల్ కోఆర్డినేట్స్ మార్చి అనుమతులు ఇచ్చారని, అలాగే హెచ్‌ఎండిఏ నుంచి మాన్యువల్ అనుమతులు తీసుకుని నిర్మాణాలు చేపట్టినట్లు ఆరోపించారు. నవంబర్‌లో జరిగిన జాయింట్ సర్వే



రిపోర్ట్‌లో ఈ విషయాలు స్పష్టంగా పేర్కొన్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.అందువల్ల జిల్లా ఏడి సర్వే అధికారి ఆధ్వర్యంలో మళ్లీ జాయింట్ సర్వే నిర్వహించి, తక్షణమే నిర్మాణ పనులను నిలిపివేయాలని, బఫర్ జోన్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని మరియు ఎఫ్‌టిఎల్ కోఆర్డినేట్స్ మార్పుపై విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, ఎల్ల స్వామి, పాండు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ




**కాప్రా, మార్చి 09, (తెలంగాణ దిశ)** :కాప్రా జెడ్‌పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాప్రా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బైరి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, గురువులు, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల అభివృద్ధికి, విద్యా రంగానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులు ధైర్యంగా ముందుకు సాగాలి

## - జిల్లా కలెక్టర్ మను చౌదరి

## - దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు పంపిణీ




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 09 (తెలంగాణ దిశ)**:దివ్యాంగులు ప్రభుత్వం అందించే ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఆర్థికంగా ఎదగాలని, వారికి అవసరమైన మార్గనిర్దేశం మరియు సహాయ సహకారాలను అందించేందుకు జిల్లా పరిపాలన ఎల్లప్పుడూ ముందుంటుందని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. సోమవారం అల్వాల్‌లోని సఖీ సెంటర్‌లో జిల్లా మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దివ్యాంగులకు 56 ట్రైసైకిళ్లు, 14 వీల్‌చైర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు శారీరక పరిమితులు ఉన్నప్పటికీ మానసికంగా ధైర్యంగా ఉంటే జీవితంలో ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని అన్నారు. దివ్యాంగులు నిరుత్సాహపడకుండా తమ ప్రతిభను గుర్తించి ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు,



సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. సొంతంగా వ్యాపారం ప్రారంభించడం, స్టార్టప్‌లు ప్రారంభించడం లేదా చిన్న దుకాణాలు ఏర్పాటు చేయాలనుకునే దివ్యాంగులకు ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారం అందిస్తామని తెలిపారు. అదేవిధంగా దివ్యాంగుల పిల్లల విద్యాభ్యాసం, కెరీర్ నిర్మాణం కోసం కౌన్సెలింగ్, స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు వంటి అంశాల్లో కూడా ప్రభుత్వం సహాయం అందిస్తుందని చెప్పారు. మానసిక ధైర్యంతో ముందుకు సాగితే అవకలనం ఎప్పుడూ అడ్డంకి కాదని పేర్కొన్న కలెక్టర్, దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈసారి వీల్‌చైర్లు, ట్రై సైకిళ్లు అందని వారికి తదుపరి దశలో తప్పకుండా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్‌తో కలిసి కలెక్టర్ దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు పంపిణీ చేశారు.
కార్యక్రమం అనంతరం సఖీ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించి అక్కడి సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్, ఆర్డీఓ ఓం ప్రకాష్, అల్వాల్ తహసీల్దార్ రాములు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి (డీడబ్ల్యూఓ) శారద తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజెఎఫ్ రాజకీయ పార్టీకి అనుబంధం కాదు

## - త్వరలో భారీగా రాష్ట్ర మహాసభలు

## - రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య

**హైదరాబాద్, మార్చి 09 (తెలంగాణ దిశ)** :తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) పట్ల కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులను అయోమయానికి గురి చేయడానికే కొందరు ఈ సంఘం తమదేనంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి ప్రచారాలను జర్నలిస్టులు నమ్మవద్దని ఆయన కోరారు. సోమవారం హైదరాబాద్‌లో నల్గొండ జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ గోలి విజయకుమార్‌తో పాటు పలువురు జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్‌లో చేరారు. వారికి మామిడి సోమయ్య సంఘం సభ్యత్వ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడబ్ల్యూజెఎఫ్ ఏ ఒక్క రాజకీయ పార్టీకి గానీ, ఏ మీడియా సంస్థకు గానీ అనుబంధం కాదని స్పష్టం చేశారు. జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం స్వతంత్రంగా పోరాటం చేస్తున్న సంఘమని తెలిపారు. సంఘం వ్యవస్థాపక సభ్యులు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారని చెప్పారు. అయితే కొందరు మాజీ నాయకులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అన్ని జిల్లాల్లో మహాసభలను త్వరితగతిన పూర్తి చేసి, త్వరలో రాష్ట్ర మహాసభను భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు మామిడి సోమయ్య తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్



ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టుల ప్రధాన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రెండు సంవత్సరాలుగా జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఉద్యమానికి టీడబ్ల్యూజెఎఫ్ సిద్ధమవుతుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కో కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవికుమార్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

## - మహిళా కార్మికులకు చీరల పంపిణీ



**నాచారం, మార్చి 09, (తెలంగాణ దిశ)** :అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నాచారం ఎక్స్ రోడ్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వి.ఎస్ అహల్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మందుముల రాజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ మహిళా కార్మికుల అహర్నిశల సేవలను గౌరవిస్తూ వారికి చీరలు పంపిణీ చేసి సత్కరించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళా కార్మికులు నగర శుభ్రత, ప్రజా సేవల్లో ఎంతో కష్టపడుతున్నారని, వారి సేవలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని తెలిపారు. అనంతరం మహిళా నాయకులకు



చీరలు పంపిణీ చేసి మహిళలతో కలిసి మహిళా దినోత్సవ కేక్ కట్ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా వి.ఎస్ అహల్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం మరియు నాచారం డివిజన్ అభివృద్ధికి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన నిరంతరం ముందుండి పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఎస్ అహల్య ప్రకాష్ రెడ్డి, జి. కృష్ణా రెడ్డి, బి. శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ హెచ్.ఆర్ మోహన్, విజయలత అశ్వత్థామ రెడ్డి, సంతోష్ రెడ్డి, తుంగ తిరుపతి, సునీల్ రెడ్డి, ఉమా, భవాని గౌడ్, సేవాదళ్ వెంకటేష్, ఫజియుద్దీన్, రఘు, మహేష్ యాదవ్, ప్రేమ్ కుమార్ గౌడ్, అజీమ్, నరసింగ్ రావు, షరీఫ్, గద్ద క్రాంతి, శంకర్ గౌడ్, బాలరాజు, నరేష్, సిహెచ్ నరేష్, రవి యాదవ్, ఎండి యూసుఫ్, అశోక్ గౌడ్, శ్రీమంత్ గౌడ్, బాలరాజ్ గౌడ్, బాలు, ఫిరోజ్, రేవంత్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి హెచ్ఎండిఏ లే అవుట్ అభివృద్ధిపై చర్యలు చేపడతాం

## - హెచ్ఎండిఏ జాయింట్ కమిషనర్ శ్రీవాత్సవ కోట ఐఏఎస్ హామీ



**మేడిపల్లి, మార్చి 09, (తెలంగాణ దిశ)** :మేడిపల్లి హెచ్ఎండిఏ లేఔట్ అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్ఎండిఏ జాయింట్ కమిషనర్ శ్రీవాత్సవ కోట ఐఏఎస్ తెలిపారు. హెచ్ఎండిఏ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు అందజేసిన వినతిపత్రంపై ఆయన స్పందించారు.మూడేళ్లు దాటినప్పటికీ మేడిపల్లి హెచ్ఎండిఏ లేఔట్ అభివృద్ధి పనులు జరగకపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఆర్ఐ పర్వతాపూర్ 60 ఫీట్ల అప్రోచ్ రోడ్డు సమస్యను పరిష్కరించాలని, విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదని, కోట్లాది రూపాయల విలువ చేసే పార్కు స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని వాటిని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా రోడ్డు మధ్యలో ఉన్న వినాయక విగ్రహాన్ని



ప్రధాన పార్క్ స్థలంలో కాకుండా ఇప్పటికే ఉన్న దేవాలయాల ప్రాంగణంలో ప్రతిష్టించాలని సూచించారు. ఫుడ్ ఫార్మేషన్ వేస్ట్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై చర్యలు తీసుకోవాలని, లేఔట్ చుట్టూ ఉన్న స్థలాలు కబ్జాలకు గురి కాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కూడా కోరారు. ఈ మేరకు హెచ్ఎండిఏ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపల్లి పద్మారెడ్డి, కార్యదర్శి ఈదునూరి హేమంత్ కుమార్ తో పాటు వి. సాంబయ్య, చామల సంతోష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సతీష్, హనుమాన్ రెడ్డి తదితర సభ్యులు జాయింట్ కమిషనర్ శ్రీవాత్సవ కోట ఐఏఎస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వినతి పత్రంపై స్పందించిన జాయింట్ కమిషనర్ శ్రీవాత్సవ కోట ఐఏఎస్ సంబంధిత విభాగాల అధికారులను ఆదేశిస్తూ మేడిపల్లి హెచ్ఎండిఏ లేఔట్‌పై శుక్రవారంలోపు సమగ్ర రివ్యూ రిపోర్ట్ సమర్పించాలని, ముఖ్యంగా విద్యుత్ సమస్యపై ప్రత్యేక నివేదిక ఇవ్వాలని సూచించారు.

# ద్వారకాపురి కాలనీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**కుషాయిగూడ, మార్చి 09, (తెలంగాణ దిశ)** :అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కుషాయిగూడ ద్వారకాపురి కాలనీలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీలోని మహిళలు ఒకచోట చేరి ఆనందోత్సాహాలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కాలనీ ప్రతినిధులు మహిళలు సమాజ అభివృద్ధికి ముఖ్య ఆధారమని పేర్కొన్నారు. కుటుంబ నిర్వహణతో పాటు సమాజ నిర్మాణంలో కూడా మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళల సాధికారతతోనే సమాజం ముందుకు సాగుతుందని, విద్య, ఉపాధి, నాయకత్వ రంగాల్లో మహిళలు మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు. అదే విధంగా కాలనీ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం ఎంతో అవసరమని, శుభ్రత, ఐక్యత, సామాజిక సేవా కార్యక్రమాల్లో మహిళలు ముందుండి పనిచేస్తున్నారని అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి మహిళల ఐక్యతను పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు సుబ్బారావు, దేవేందర్, కాలనీ వాసులు రామ్మూర్తి, మహిళలు పలుగుల రజిని, సత్యవాణి, ఝాన్సీ, యమునా, అనన్య, నిక్కీ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల బాధలను సీఎంకు వివరించాలి

## - ఉద్యమకారులకు కోదండరామ్ సూచన... పూస శ్రీనివాస్



**తార్నాక, మార్చి 09, (తెలంగాణ దిశ)** :తెలంగాణ ఉద్యమకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించాలని ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ ఉద్యమకారులకు సూచించారు. సోమవారం తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు ఉద్యమకారులు కోదండరామ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడి నిరసనలు చేసి జైలుకు వెళ్ళి ఆరోగ్యాలు, ఆర్థిక, శారీరకంగా, నష్ట పోయి అనేకమంది ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డికి గుర్తుచేసి అమలు చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పూస శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 2014 నుండి 2018 వరకు ఉద్యమకారులను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2018న రేవంత్ రెడ్డిప్రభుత్వం వచ్చిన నుండి ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలం, రూ. 30 వేల పెన్షన్ ప్రతి ఉద్యమకారులకు హెల్త్ కార్డులు, ఉద్యమకారులకు తెలంగాణ ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మెరుగు మధు, నాయకులు డి.ఎస్. మాణిక్యమ్మ, గొర్ల లక్ష్మణ్, బుర్రి అయిలయ్య, గోపరాజు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మహిళలకు వందనాలు!

భారతీయ సంస్కృతిలోనే స్త్రీలకు అత్యంత గౌరవం ఉంది. అనాదిగా స్త్రీని పరమ పూజ్యనీయంగా చూసే వారు. అందుకేనేమో మన ఇతిహాసంలో మహిళనే ఎక్కువగా గౌరవించేవారు. సతీ అనసూయ, సతీ అరుంధతి, సీత, సావిత్రి, ద్రౌపది ఇలా గౌరవప్రదమైన స్థానాల్లో స్త్రీలు ఉండేవారు. అమ్మవారిగా కూడా కాళీ, లక్ష్మీ, సరస్వతి, దుర్గా ఇలా పూజలు నిర్వహించేవారం. నదులకు కూడా గంగా, యమున, సరస్వతి, గోదావరి, కృష్ణ, పేర్లతో గౌరవించుకున్నాం. ఇంతటి ఉత్కృష్టత కలిగిన మన చరిత్ర నుంచి మనం పక్కకు తప్పుకున్నామా అన్న బాధ కలుగుతోంది. స్త్రీని స్త్రీగా కాకుండా ఆటవస్తువుగా, భోగవస్తువుగా చూస్తున్న తీరుకు తలదించుకోవాలి. స్త్రీకి ఇప్పుడు గౌరవంగా చేస్తున్నందుకు సిగ్గుపడాలి. యత్రనార్యంతు పూజ్యంతే.. అన్న ఆర్యోక్తికి భిన్నంగా మన ప్రవర్తన, మన నడత మారడం ఆందోళనకరం. ప్రతియేటా అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు జరుపుకుంటున్నా మార్పులు రావడం లేదు. సమాజంలో మృగాళ్ళు విజృంభిస్తున్నారు. కఠిన చర్యలు తీసుకోక పోవడం కూడా ఓ కారణం. మన సమాజం గతంలో ఇచ్చిన గౌరవాన్ని మళ్లీ పునరుద్ధరించుకోవాల్సి ఉంది. మహిళలకు అన్నరంగాల్లో పెద్దపీట వేసేలా ప్రతిన తీసుకోవాలి. ఏటా అంతర్జాతీయ దినోత్సవాలను కాకుండా నిత్యం మనమంతా మహిళలను గౌరవించేలా మన సమాజాన్ని మార్చుకోవాలి. మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోంది. ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో, ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సోవియట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైంది. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజికహక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారు. ఈ రోజున కొంతమంది వంకాయ రంగు రిబ్బనులు ధరిస్తారు. ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది. తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదు. ఆమెలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘంలోనూ ఎన్నో పాత్రల్లో బాధ్యతగా ఇమిడి పోతోంది. సమాజంలో మగవారితో సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుంది. అంతెందుకు యుద్ధరంగంలోనూ మహిళ సమర్థంగా తన బాధ్యతలను నిర్వహిస్తోంది. అంటే ఆమెకు ప్రోత్సాహం అందిస్తే ..ఎంతటి పాత్రను అయినా అవలీలగా పోషించే శక్తి మహిళ సొంతం. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్నంటాయి. వీటన్నింటికి ప్రతీకగా ప్రపంచంలోని మహిళల కోసం 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'ని ఏర్పాటు చేశారు. ముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో వారి పాత్ర కీలకం. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుంది. ఈ రోజున వారు సాధించిన విజయాలకు గుర్తుగా వారిని గౌరవించే రోజు. నేడు అన్ని రంగాల్లోనూ ముందున్న మహిళలు.. తమ అద్భుత తెలివి, ఆలోచించే విధానంతో రోజురోజుకూ పురోగతి సాధిస్తున్నారు. 1909 ఫిబ్రవరి 28న జాం న్యూయార్క్ నగరంలో అమెరికన్ సోషలిస్ట్ పార్టీ జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంది. కార్మిక కార్యకర్త థెరిసా మల్కెయిల్ నగరంలోని రెడీమేడ్ గార్మెంట్స్ కార్మికులపై జరుగుతున్న అణచివేతని ఖండిస్తూ ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. దీని ప్రాముఖ్యతని చూసి ముగ్గురైన అమెరికన్ సోషలిస్ట్ నాయకులు మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాల్సిన అవసరం ఉందో చెప్పారు. కానీ, ఆ టైమ్‌లో ప్రత్యేకమైన రోజుని అనుకోలేదు. ఈ నేపథ్యంలో 1975, 1977లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐరాస నిర్వహించింది. సంస్థ సంబరాలు ప్రారంభించి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. ఈ రోజున మహిళల హక్కులని కాపాడి, వారు శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలని కట్టుబడి ఉంది.లింగ సమానత్వాన్ని జరుపుకుంటారు. ఈ రోజున వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళల్ని గుర్తించి వారికి గౌరవిస్తారు. సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ, పురుషులు సమానమని చెప్పడమే ముఖ్య ఉద్దేశ్యం.ఇక ఈ రోజున ప్రత్యేకమైన కొన్ని రంగుల దుస్తులు కూడా ధరిస్తారు. ఎక్కువగా ఊదారంగు(పర్పుల్), ఆకుపచ్చ, తెలుపు రంగుల వస్త్రాలని ధరిస్తారు. ఇక్కడ పర్పుల్ అంటే ఊదా రంగా న్యాయ, గౌరవానికి సూచనగా, ఆకుపచ్చ రంగు హామిని ఇస్తుంది. ఇక తెలుపు స్వచ్ఛతకి సూచనగా ధరిస్తారు. అదే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏ దేశానికి, సంస్థ, సంఘానికి మాత్రమే పరిమితం కాలేదు. ప్రపంచ వ్యాప్తంగా దీనిని జరుపుకుంటారు. అమ్మ, గురువు, అక్క, చెల్లి,భార్య, ఇలాంటి ఎన్నో ముఖ్య పాత్రలు పోషిస్తున్న వారందరికీ ఈ రోజున కృతజ్ఞతలు అదే విధంగా అభినందనలు తెలపడం మన బాధ్యత. విధి. దీని వల్ల వారు అందించిన సేవలని మీరు గుర్తించినట్లుగా అవుతుంది. అందుకే మనమంతా మాతృమూర్తి అయిన స్త్రీలను గౌరవించడం అలవాటు చేసుకోవాలి. ఇంటినుంచే ఈ ఆచారం రావాలి. సమాజంలో ఆమె గౌరవాన్ని కాపాడాలి. అప్పుడే మన సంస్కృతిని ముందుకు తీసుకుని పోగలం. అంతేగాకుదు మహిళ లేకుంటే మనుగడ లేదని, సృష్టి లేదని గుర్తించాలి.

# రాజకీయ నాయకులను,టీపీఓ,కమిషనర్లను మేనేజ్ చేశానంటూ అక్రమ షెడ్ నిర్మాణం...?

**- ఔవుషాపూర్--ఘట్కేసర్ ప్రధాన రహదారిపై వాణిజ్య అక్రమ నిర్మాణం**
**- చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్న జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు?**



**ఘట్కేసర్, మార్చి 09, (తెలంగాణ దిశ)** :ఔవుషాపూర్ నుండి ఘట్కేసర్ సర్కిల్‌కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఎలాంటి అనుమతులులేకుండా వాణిజ్య అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతుండటం స్థానికంగా చర్చనీయాంశమైంది. జాతీయ రహదారి (ఎన్‌హెచ్)కు అనుకుని ఉన్న ఈ ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా షెడ్ నిర్మాణం కొనసాగుతుండగా, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఘట్కేసర్ సర్కిల్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారిలోనే ఈనిర్మాణం జరుగుతున్నప్పటికీ, జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు, టీపీఓ, కమిషనర్ కార్యాలయాలు దీనిపై స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తున్నదని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే టౌన్ ప్లానింగ్ విభాగమే అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండగా, ఇలాంటి నిర్మాణాలు నిర్బంధం లేకుండా కొనసాగడం పై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. సంబంధిత వ్యక్తి రాజకీయ నాయకులను, టీపీఓలను, కమిషనర్లను మేనేజ్ చేసుకున్నానంటూ దర్జాగా అక్రమ షెడ్ నిర్మాణం చేపడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అంశంపై ఇప్పటికే కొన్ని పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ, మల్కాజ్‌గిరి జోన్‌కు చెందిన జీహెచ్ఎంసీ




టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోందని చెబుతున్నారు. ఔవుషాపూర్--ఘట్కేసర్ ప్రధాన రహదారిపై జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఘట్కేసర్ సర్కిల్-06 డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని కోరుతున్నారు.

# చర్లపల్లి డివిజన్‌లో రూ.106 లక్షల రోడ్డు పనులకు శంకుస్థాపన

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





**చర్లపల్లి, మార్చి 09, (తెలంగాణ దిశ)** :ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చర్లపల్లి డివిజన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరో అడుగు పడింది. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో పలు కాలనీలలో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్‌లో రూ.44 లక్షలు, కృష్ణా నగర్‌లో రూ.10 లక్షలు, సిల్వర్ ఓక్ కాలనీలో రూ.14 లక్షలు, విద్య మారుతి నగర్‌లో రూ.38 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.
మొత్తం రూ.106 లక్షల వ్యయంతో ఈ రోడ్డు పనులు చేపట్టబడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని కాలనీలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వంటి ప్రాథమిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా రోడ్ల సమస్య వల్ల ఇబ్బందులు పడుతున్న కాలనీలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ రోడ్డు పనులు పూర్తి అయిన తర్వాత స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు కూడా తగ్గుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఏఈ అభిషేక్, పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్‌కు ఘన సన్మానం



**యాదాద్రి భువనగిరి, మార్చి 09,(తెలంగాణ దిశ)** :యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్‌ను తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూతాడి సురేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ హాజరై డాక్టర్ మనోహర్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ చేస్తున్న కృషిని అభినందించారు. ప్రజారోగ్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర నాయకులు అంగడి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయపురం వెంకటేశ్వర్లు, ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ఉండ్రాతి రవి, వల్లభాయ్ శివ తదితరులు పాల్గొన్నారు.

# చెత్తను ఎప్పటికప్పుడు ఎత్తి వేయాలి

**- ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్త**




**కాప్రా, మార్చి 09, (తెలంగాణ దిశ)** :ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉప్పల్ జోనల్ కమిషనర్ శ్రీమతి రాధిక గుప్త కందిగూడ మాణిక్ సాయి ఎన్ క్లేవ్, గౌడపురి, సాకేత్ కాలనీలలో పార్కుల పరిస్థితి పరిశీలించి అక్కడ సౌకర్యాలు మెరుగుపరచడానికి ప్రణాళికలు సిద్ధం చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. శానిటేషన్ విభాగం అధికారులు, రాంకీ సంస్థ అధికారులు సూపర్ వైజర్లతో వారి పనితీరును పరిశీలించి శానిటేషన్ విషయంలో బాధ్యతగా వ్యవహరించి సర్కిల్ లో పరిశుభ్రంగా ఉంచడానికి చెత్తను ఎప్పటికప్పుడు ఎత్తి వేయవలసిందిగా, ప్రతి ఇంటి నుండి స్వచ్ఛ చెత్తను రోజువారీగా సేకరించి జివీపీలు తగ్గించాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి శానిటేషన్ విభాగం డిఈ సాలిస్ట్ మేనేజ్ మెంట్ రవి సాలరీ సూపర్ వైజర్ సుదర్శన్, రామ్ కి వెహికల్స్ ఇంచార్జ్ అమానుల్లా ఖాన్, సర్కిల్ ఇంచార్జ్ నవీన్ కుమార్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ యుబిడి అన్నపూర్ణ సర్కిల్ మేనేజర్ అనిల్ కుమార్, సూపర్ వైజర్ అజయ్ కుమార్ పాల్గొన్నారు.



# దుండిగల్ మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, మార్చి 09, (తెలంగాణ దిశ):**
కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం పరిధిలోని దుండిగల్‌లోని శ్రీశ్రీశ్రీ గొల్ల కెతమ్మ, బలిజ మేడలమ్మ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానాన్ని మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ సోవ ంవారం దర్శిం చుకున్నారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లికార్జున స్వామివారి ఆశీస్సులు, కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సమృద్ధి కలగాలని స్వామివారిని ప్రార్థించిన ట్లు తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ యాదవ్, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యంరెడ్డి, ప్రేమ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లిలో సిఐఏ ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో ప్రారంభోత్సవం






**చర్లపల్లి, మార్చి 09, (తెలంగాణ దిశ) :**
చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ కార్యాలయ సముదాయం ఫేజ్ టూలో సోమవారం ఏర్పాటు చేసిన సిఐఏ ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో--2026 (6వ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్)ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి ఎక్స్‌పోలో వివిధ పారిశ్రామిక స్టాళ్లను సందర్శించారు. స్థానిక పరిశ్రమల అభివృద్ధి, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) ప్రోత్సాహం కల్పించే కార్యక్రమాలు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమలు అభివృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు పెరు గుతాయని, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఇదిఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గెస్ట్ ఆఫ్ హానర్‌గా టీఐఎఫ్ అధ్యక్షులు కె. సుధీర్ రెడ్డి, చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షులు డి.శ్రీనివాస రెడ్డి, కార్యదర్శి పిఎస్. మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమ శేఖర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, సంఘ సభ్యులు స్థానిక ప్రముఖులు ఈ ఎక్స్‌పోలో పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.




# వికలాంగుల హక్కుల జాతీయ వేదిక డైరీ ఆవిష్కరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 09, (తెలంగాణ దిశ) మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పిఆర్ డి) 2026 డైరీని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజన్ మహ్మద్, జిల్లా వికలాంగుల సంక్షేమ అధికారి శారదలతో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి ఎన్ పిఆర్ డి సంస్థ చేస్తున్న సేవలను అభినందించారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ఎన్ పిఆర్ డి చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ పిఆర్ డి రాష్ట్ర అధ్యక్షుడు కె. వెంకట్, జిల్లా కార్యదర్శి నాగలక్ష్మి, టీవీహెచ్ఎస్ఎస్ అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్, శివకృష్ణ, వినయ్, అధికారులు యాదగిరి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికలాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలను సమర్థంగా వినియోగించుకోవాలని నాయకులు సూచించారు.

# ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి

**ఉప్పల్, మార్చి 09, (తెలంగాణ దిశ) :** ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని స్థానిక ప్రజలు ప్రశం సిస్తున్నారు. నియోజకవర్గం లోని అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు వంటి అభివృద్ధి పనులను వేగవంతంగా చేపడుతు న్నారు. అన్నా అంటే నేనున్నానంటూ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. కాలనీలలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షం గా విని వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గాలు చూపించ డం ఆయన ప్రత్యేకతగా నిలుస్తుంది. అదే విధంగా సమాజం లోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం తనదైన శైలిలో పనిచేస్తూ యువత, మ హిళలు,వృద్ధులు, పేదలు వంటి ప్రతి వర్గానికి ఉపయోగపడే కార్యక్రమా లను అమలు చేస్తున్నా రని నాయకులు తెలిపారు. ఈ క్రమంలో విద్య, ఆరోగ్యం, సామాజిక సేవ రంగాల్లో కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ప్రత్యేకంగా బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు సమాజంలోని పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో దోహదం చేస్తున్నాయని పలువురు సామాజికవేత్తలు అభిప్రాయపడు తున్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సహాయం, వైద్య సహాయం, పేద కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ వంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నా యని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రజలకు మరింత చేరువ అవుతున్నారని, ఆయన సేవలను గుర్తిస్తూ నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని స్థానిక నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషి భవిష్యత్తులో మరింత ఫలితాలను ఇస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



**సాదాసీదా ఎమ్మెల్యే -- ప్రజల మనసు గెలుచుకుంటున్న బండారి లక్ష్మారెడ్డి**

ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన సాదాసీదా స్వభావంతో.ప్రజల మనసును గెలుచుకుంటున్నారు. పదవిలో ఉన్నప్పటికీ ఎలాంటి ఆర్భాటం లేకుండా, గన్‌మెన్‌లు లేకుం డానే ప్రజల మధ్య తిరుగుతూ సామాన్యుడిలా వ్యవహరించడం స్థానికులను ఆక ట్టుకుం టుంది. ప్రజలకు ఎప్పుడైనా సులభంగా అందుబాటులో ఉండాలనే సంకల్పంతో ఆయన భద్రతా సిబ్బంది (గన్ మెన్‌లు) తీసుకోవడానికి కూడా నిరాకరించడం విశేషం. ప్రజలతో నేరుగా కలిసిపోవడం ద్వారా వారి సమస్యలను తెలుసు కుని వెంటనే పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ఆయన పనిచేస్తున్నారు. కాలనీలు, బస్తీల్లో తరచుగా పర్యటిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా విని సంబంధిత అధికా రులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ఒక ప్రజా ప్రతినిధిగా కాకుండా కుటుంబ సభ్యుడిలా ప్రజలతో మమేకమై ఉండటం ఆయన ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. నియోజకవర్గంలోని రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి, విద్యుత్తు, వీధి దీపాలు తదితర సమస్యలు, కాలనీల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారు. అలాగే పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వారికి చేరేలా కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే అయినప్పటికీ సామాన్యుడిలా ప్రజల మధ్య ఉండటం వల్ల పార్టీ కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలతో కూడా ఆయనకు మంచి అనుబంధం ఏర్పడింది.

ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన ధ్యేయమని చెబుతూ, ఉప్పల్ నియోజ కవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిరంతరం శ్రమిస్తున్నానని ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పేర్కొంటున్నారు. అలాగే ప్రజలకు ఎప్పుడైనా అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయన పేరు తెచ్చుకోవడం నియోజకవర్గ ప్రజలను మరింత ఆకట్టుకుంటుంది. సాధారణ జీవన శైలితో ప్రజల మధ్య తిరుగుతూ సేవ చేయడం ద్వారా ప్రజా నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు.

# బాచుపల్లిలో హైడ్రా దూకుడు

## ప్రణీత్ ఆంటీలియా వెంచర్ లో కాంపౌండ్ వాల్, షెడ్డు కూల్చివేత





**కుత్బుల్లాపూర్,మార్చి 09, (తెలంగాణ దిశ):**బాచుపల్లి లోని ప్రణీత్ ఆంటీలియ వెంచర్ లో సోమవారం హైడ్రా అధికారులు కూల్చివేత లు చేపట్టారు. ప్రధానంగా ప్రణీత్ ఆంటీలియ వెంచర్ లోని చివరి గోడ (కాంపౌండ్ వాల్), అనుమతి లేని ఒక షెడ్డును సోమవారం హైడ్రా అధికారులు తొలగించారు. గత కొంతకాలంగా ప్రణీత్ ఆంటీల వాసులకు ఈ వెంచర్ వెనకాల ఉన్న రోడ్డు స్థలానికి మల్లంపేట వాసులతో విభేదాలు ఉన్నాయి. మల్లంపేట వాసులు ప్రణీత్ ఆంటీలియా లోపల నుండి వెనకాల మల్లంపేట్, ఎగ్జిట్ ఫోర్ ఎ ఔటర్ రింగ్ రోడ్డు వరకు ప్రణీత్ ఆంటీలియా లోపల నుండే రోడ్డు ఉంటుందని కాంపౌండ్ వాల్ అబ తీసివేసి అందులో నుండి రోడ్డు ఇవ్వాలని పలువురు మల్లంపేట వాసులు గతంలోనే హైడ్రా అధికారులను ఆశ్రయించారు. అయితే గతంలో ఒకసారి హైడ్రాధికారులు ఈ విషయమై ప్రణీత్ ఆంటీలియాలో కూల్చివేతలు చేపట్టారు. ఆనాడు స్థానికులు ఈ విషయమై కోర్టును ఆశ్రయించారు. ఈనెల 7న హైడ్రా అధికారులు మళ్లీ ప్రణీత్ అంటిలియ వాసులకు







నోటీసులు ఇచ్చారు. ప్రణీత్ ఆంటీలియా లోపల నుండి ప్రధాన రహదారిమల్లంపేట వరకు ఉంటుందని, అలాగే నూతనంగా ఏర్పడిన ఔటర్ రింగ్ రోడ్డు 4ఎ వరకు రోడ్డు ఉంటుందని ఆ నోటీసులో స్పష్టం చేశారు. అయితే తాము న్యాయపరంగా కోర్టును ఆశ్రయించక ముందే హైడ్రా అధికారులు వచ్చి సోమవారం ఉదయం భారీ పోలీసు బందోబస్తుతో ప్రణీత్ ఆంటీలియ చివరి గోడను తీసివేసి అక్కడే అనధికారికంగా ఏర్పడిన షెడ్డును కూడా తొలగించి వేశారు. దీంతో ప్రణీత్ ఆంటీలియా వాసులు పెద్ద సంఖ్యలో గుమ్మిగుడి హైడ్రాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కాంపౌండ్ వాల్ ను తీసివేయకుండా అడ్డుపడ్డారు. ఈ సందర్భంగా కాలనీ వాసులకు హైడ్రా అధికారులతో వాగ్వివాదం జరిగింది.

పెద్ద సంఖ్యలో కాలనీ మహిళలు హైడ్రా అధికారులను అడ్డుకోవడానికి ప్రయత్నించగా మహిళా పోలీసులు కల్పించుకొని అడ్డుపడిన మహిళలను పక్కకు తొలగించారు. స్థానికుల నిరసనల మధ్యనే హైడ్రా అధికారులు కాంపౌండ్ వాల్ ను కూల్చివేశారు.

# తిరునల్లార్ శని క్షేత్రంలో ఘనంగా శని పేర్చి ఉత్సవాలు

**లక్షలాది భక్తుల సమక్షంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు - తులసమ్మ చారిటబుల్ ఫౌండేషన్, సోలీస్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత అన్న ప్రసాద వితరణ**









**కరైకల్,మార్చి 09, (తెలంగాణ దిశ):** పాండిచ్చేరిలోని తిరునల్లార్‌లో గల ప్రసిద్ధ ధర్బరణ్యేశ్వర స్వామి ఆలయంలో శని పేర్చి పవిత్ర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కుంభ రాశి నుండి మీన రాశికి శని గ్రహంమారిన సందర్భంగా ఈ నెల 6వ తేదీ నుండి 45 రోజులపాటు ప్రత్యేక ఉత్సవాలను ఆలయ అధికారులు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా మార్చి 6, 7, 8 తేదీలలో సుమారు ఆరు లక్షల మంది భక్తులు ఆలయాన్ని సందర్శించి శని భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి రెండున్నర సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ శని పేర్చి ఉత్సవాలకు దేశం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భక్తి పారవశ్యంతో పాల్గొన్నారు. ఆలయ 27వ పీఠాధిపతి మహా సన్నిధానం శ్రీ లా శ్రీ కైలై మాసిలామణి దేశిక జ్ఞాన సంబంధ పరమాచార్య స్వామిగళ్ వారి ఆశీర్వాదాలతో ఈ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా తులసమ్మ చార్టబుల్ ఫౌండేషన్, సోలిస్ హాస్పిటల్ చైర్మన్ నందనపాటి రాము ఆధ్వర్యంలో సుమారు రెండు లక్షల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఐదవ సారి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఆలయంలో హోమాలు, శని భగవానుడి అభిషేకాలు నిర్వహించగా నందనపాటి రాము కుటుంబ సభ్యులు, సోలిస్ హాస్పిటల్ సిబ్బంది భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ధర్బరణ్యేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ శివ శ్రీ టి. రాజస్వామి నాథ శివాచార్యులు, మాలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరికపూడి గాంధీ, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే భీరం హరివర్ధన్ రెడ్డి, హుజురాబాద్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి, కరైకల్ జిల్లా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లక్ష్మీ సౌజన్య, కరైకల్ కలెక్టర్ ఇషితా రాఠీ, ఈఓ సుబ్రమణ్యం, కాప్రా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, శంకర్ బాబు, విజయేందర్ రెడ్డి, గజేందర్, మోహన్, అరికపూడి ప్రసాద్, డాక్టర్ కె. వెంకటేశ్వర ప్రసాద్, డాక్టర్ కోటేశ్వరరావు, యుఎస్ఏ బాలాజీ, వెంకట రాజు, మేధా సురేష్, మాజీ ఏపీ లేబర్ కమిషన్ శ్రీనివాసరావు తదితరులతో పాటు సోలిస్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

**నందనంపాటి రాముకు**
**"అన్నదాన సేవా చక్రవర్తి" అవార్డు ప్రధానం**

తులసమ్మా చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్, సోలిస్ ఐ కేర్ సిఎండి నందనంపాటి రామాంజనేయులుకు ఆలయ 27వ పీఠాధిపతి మహా సన్నిధానం శ్రీలా శ్రీ కైలై మాసిలామణి దేశిక జ్ఞాన సంబంధ పరమాచార్య స్వామిగళ్ చేతుల మీదుగా అందజేశారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులుగా మెరుగు మధు



**భువనగిరి, మార్చి 09, (తెలంగాణ దిశ) :** యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ప్రముఖ ఉద్యమకారుడు మెరుగు మధును నియ మించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఉద్యమ కేంద్రమైన భువనగిరిలో సకల జనులను ముందుండి నడిపించిన టీ జాక్ కన్వీనర్‌గా మెరుగు మధు విశేషంగా పనిచేసిన విషయం తెలిసిందే. సోమవారం తెలంగాణ టీ జాక్ కన్వీనర్ ప్రొఫెసర్ కోదండరామ్ చేతుల మీదుగా తార్నాకలోని ఆయన నివాస గృహంలో మెరుగు మధుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మెరుగు మధు మాట్లా డుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించి నందుకు సంఘం నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలకు కీలక కేంద్రమని గుర్తు చేశారు. ఉద్యమ సమయంలో పోరాటంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడి ఆకాంక్షలు, హక్కులు నెరవేరేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉద్యమకారులను సమన్వ యం చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి పాటుపడతానని పేర్కొన్నారు. అలాగే తన నియామకానికి సహకరించిన రాష్ట్ర తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు పూస శ్రీనివాస్‌తో పాటు ఇతర నాయకులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు డిఎస్. మాణిక్యమ్మ, ఆటో జాక్ నాయకులు లక్ష్మణ్, గోపరాజు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

# కమలానగర్ లో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు






**ఏఎస్ రావునగర్, మార్చి 09, (తెలంగాణ దిశ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సోమవారం కమలానగర్ మహిళా మండలి ఆధ్వర్యంలో కమలానగర్‌కాలనీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎస్ రావునగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్‌పజ్జూరి పావనిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళలు సమాజ అభివృద్ధిలో పోషిస్తున్న కీలక పాత్రను కొనియాడారు. మహిళల ఐక్యత, సాధికారత ఎంతో ముఖ్యమని తెలిపారు. మహిళలు ప్రతి రంగంలో ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, మహిళా దినోత్సవ నిర్వాహకులు మల్కా రమాదేవి, కరుణ, పద్మ, అర్చన, సుభాషిణి, వాణి, రాజేశ్వరి, యశోద, కవిత, మీరా, లక్ష్మీ, హేమలత, జయశ్రీ పాల్గొన్నారు. అదే విధంగా కాలనీ మహిళలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళలు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆనందంగా వేడుకలను నిర్వహించారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'తల్లి వడి' కేంద్రాల ప్రారంభం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 09 (తెలంగాణ దిశ): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలో బాలింతలు తమ శిశువులకు సౌకర్యవంతంగా, గోప్యతతో పాలు ఇవ్వడానికి ఏర్పాటు చేసిన "తల్లివడి కేంద్రాలు, మహిళా కియోస్క్‌లు" సోమవారం ప్రారంభించారు. మహిళా, శిశు, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మేడ్చల్ బస్ స్టాండ్, మల్కాజిగిరి రైల్వే స్టేషన్, నాగోల్ మెట్రో స్టేషన్‌లలో ఈ ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రజా ప్రదేశాలలో బాలింతలు తమ శిశువులకు గోప్యతతో, సౌకర్యవంతంగా పాలు ఇవ్వడానికి ఈ తల్లి వడి కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నాయి. ఈ సందర్భంగా మేడ్చల్ బస్ స్టాండ్ వద్ద అదనపు కలెక్టర్ తల్లి వడి కేంద్రాన్ని ప్రారంభించగా, మల్కాజిగిరి రైల్వే స్టేషన్ వద్ద జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (డిఎల్ఎస్ఏ) సెక్రటరీ, నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్ సిపిసిఆర్) సభ్యులు ఈ కేంద్రాలను ప్రారంభించారు. మహిళలు, శిశువుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా బాలింతలు, చిన్నపిల్లల తల్లులకు ప్రజా ప్రదేశాల్లో అవసరమైన సౌకర్యం అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ అధికారితో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాటమయ్య ఆలయంలో ప్రత్యేక పూజలు...





**కుషాయిగూడ, మార్చి 09, (తెలంగాణ దిశ):** కుషాయిగూడ కాటమయ్య దేవాలయాన్ని సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కాసుల సురేందర్ గౌడ్, ఆనంద్ గౌడ్, రామరాజు గౌడ్, రాఘవేందర్ గౌడ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



## అక్రమ మద్యంపై ఎక్సైజ్ శాఖ నిఘా

హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 9 నుండి నామినేషన్లు స్వీకరిస్తారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. అక్రమ మద్యం రవాణాను అడ్డుకునేందుకు తెలంగాణ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అప్రమత్తమైంది. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం రాకుండా ప్రత్యేక నిఘా పెట్టింది. మద్యం దుకాణదారులకు నియమావళిపై అవగాహన కల్పిస్తూ, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగరా మోగింది. మొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, సర్పంచ్, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ రెడీ అయ్యింది. ఈ నెల అనగా అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని ఎన్నికల సంఘం తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నగదు, మద్యం రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు, అబ్కారీ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఎక్కడికక్కడ ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అబ్కారీ శాఖ కీలక ప్రకటన చేసింది.. తెలంగాణలో సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో అబ్కారీ శాఖ అలర్ట్ అయ్యింది. రాష్ట్రంలో అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికలు రచిస్తున్నారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల నుండి తెలంగాణలో అక్రమం గా మద్యం ప్రవేశించకుండా చూడటం కోసం సరిహద్దుల్లో ఉన్న అన్ని తపాలా, పోలీస్, ఎక్సైజ్ స్టేషన్లను అలర్ట్ చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలోఉన్న 34 ఎక్సైజ్ జిల్లాల పరిధిలోని.. 139 పోలీస్ స్టేషన్లలో గుడుంబా తయారీ, అమ్మకం, సరఫరా మీద ప్రత్యేక నిఘా పెట్టారు. దీంతో పాటుగా ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణ కు నల్లబెల్లం మద్యం, ఇతర అక్రమ మద్యం రాకుండా తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన ఏపీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి అక్రమ మద్యం రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకునేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# కళ్లను ప్రేమిద్దాం




"సర్వేంద్రియానాం నయనం ప్రధానం' అన్నారు. కళ్లు మన ముఖానికి ఆభరణాలు. కళ్ల అందాన్ని, ప్రకృతి సౌందర్యాన్ని వర్ణించని కవులు వుండరంటే అతిశయోక్తి కాదేమో. 'మెరిసే తారలదే రూపం / విరిసే పువ్వులదే రూపం/ అది నా కంటికి శూన్యం/ మనసున కొలువై/ మమతల నెలవై వెలసిన దేవిది ఏ రూపం/ అది నా కంటికి శూన్యం' అంటారు 'సిరివెన్నెల'. ప్రకృతి, పువ్వులు, తారలు, ప్రేయసీ%ా% ఇవేకాదు.. మనిషికి నచ్చేవి, మనసు మెచ్చేవి కంటి నిండా దర్శించి, మది నిండా నింపుకోవాలంటే, వాటిని చూడగలిగే దృష్టి వుండాలి. ఆ కళ్లు ఆరోగ్యంగా వుండాలి. కళ్లు ఎంత ఆరోగ్యంగా వుంటే, ఆ మనిషి అంతే ఆరోగ్యంగా వుంటారు. అందుకే వాటిని కాపాడుకోవడం మన విధి. చాలా మంది కళ్ల విషయంలో అజాగ్రత్తగా వుంటారు. కళ్లు తెరిచిన దగ్గర నుంచి తిరిగి మూసేవరకు మనకు నిత్యం కళ్లతోనే పని. మనకు గుండె ఎంత ముఖ్యమో. కళ్లు కూడా అంతే ముఖ్యమని గుర్తుంచుకోవాలి' అంటారు ఆప్తమాలజిస్ట్ సారా మాలింగ్. మనం బాగా పరిగెత్తినప్పుడు గుండె కొట్టుకునే వేగం కూడా పెరుగుతుంది. ఆ సమయంలో పరుగు ఆపి, కాస్త విరామం తీసుకుంటాం. కానీ, కళ్ల దగ్గరకొచ్చేసరికి ఇలాంటి సడలింపులేమీ వుండవు. ఎలాంటి విరామం లేకుండా పనిచేస్తూనే వుంటాయి. ప్రస్తుతం కళ్లపై మరింత భారం, ఒత్తిడి పెరిగింది. చదువుకునే పిల్లలు ప్రింట్ మాధ్యమాల నుంచి దృశ్య (స్క్రీన్) మాధ్యమాల వైపు మారిపోతున్నారు. ఈ ప్రభావం దృష్టి లోపానికి దారి తీస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 220 కోట్ల మంది ప్రజలు ఏదో ఒక రకమైన దృష్టి లోపంతో బాధపడుతున్నారని, 2040 వాటికి మన పిల్లల్లో 50 శాతం పైగా కళ్లద్దాలు ధరించాల్సిన పరిస్థితి ఎదురవుతుందని ఒక అంచనా. ఆధునిక జీవనశైలి మనిషి చుట్టూ అల్లుకున్న సాలెగూడులా మారింది. కుటుంబం, కెరీర్, అభివృద్ధి వంటివి మనిషి జీవన శైలిని పూర్తిగా మార్చేశాయి. స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు, టాబ్లెట్లు మన రోజువారీ జీవితాల్లో అంతర్భాగమయ్యాయి. ఉద్యోగాలు ఎక్కువగా డిజిటల్ మాధ్యమాలపై ఆధారపడటం, పిల్లల నుంచి పెద్దల వరకూ గంటల తరబడి స్క్రీన్ల ముందే గడపడం ఇప్పుడు కామన్ అయింది. దీని మూలంగా దృష్టి లోపాలు, కళ్లు పొడిబారడం, మయోపియా వంటి కంటి సమస్యలు వృద్ధి చెందుతున్నాయి. ఆధునిక జీవనశైలితో ముడిపడిన పిల్లల్లో మయోపియా కేసులు ప్రపంచవ్యాప్తంగా రెట్టింపు అయినట్లు ఇటీవల ఓ మెడికల్ జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన హెచ్చరిస్తోంది.ప్రకృతితో మమేకంకావడం తగ్గడం, నిత్యం వర్క్ ఫ్రమ్ హోమ్, స్క్రీన్ టైమ్ పెరగడం, శారీరక చలనం తగ్గిపోవడం వంటి అంశాలు కంటి ఆరోగ్యాన్ని దెబ్బ తీయడమేగాక చిన్న వయసులోనే అంధత్వం బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి ఏడాది అక్టోబర్ రెండో గురువారం 'ప్రపంచ దృష్టి దినోత్సవం' జరుపుకుంటు న్నారు. కంటి ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత, అంధత్వాన్ని నివారించ డంపై అవగాహన కల్పించడంలోభాగంగా ఒక్కో ఏడాది ఒక్కో థీమ్‌తో ఈ కార్యక్రమం నిర్వహిస్తుంటారు. గతేడాది 'మీ కళ్లను ప్రేమించండి' అన్న థీమ్ ప్రతి మనిషిలో కంటి ఆరోగ్యంపై మక్కువ పెంచాలని పిలుపునిచ్చింది. 'కళ్లు మనసుకు అద్దం లాంటివి' అంటారు షేక్స్పియర్, మన జీవితంలో 80 శాతం సమాచారాన్ని కళ్ల ద్వారానే గ్రహిస్తామట. ఎవరైనా చూపు కోల్పోయినప్పుడు, అది వారి జీవితంలోని ప్రతి అంశాన్ని ప్రభావితం చేస్తుంది. కళ్లను ప్రేమించడం అంటే, వాటిని జాగ్రత్తగా చూసుకోవడం, వాటికి అవసరమైన రక్షణ ఇవ్వడం. పిల్లలైనా, పెద్దలైనా సాధ్యమైనంత వరకూ డిజిటల్ స్క్రీన్లకు దూరంగా వుండాలి. అంతేకాదు. ప్రతి ఏడాది కార్యాలయాల్లో 350 లక్షల కంటి గాయాలు సంభవిస్తున్నాయని అంచనా. అన్ని అంధత్వ కేసుల్లో.. 90 శాతం అంధత్వాన్ని ముందుగానే గుర్తిస్తే నివారించవచ్చు లేదా చికిత్స చేయవచ్చు. చిన్న సమస్యే కదా అని నిర్లక్ష్యం చేస్తే.. అది పెద్ద సమస్యగా మారే ప్రమాదం వుంది. ఇక్కడ అవగాహన కీలక పాత్ర పోషిస్తుంది. 'మీరు ఎక్కువగా మనిషి కంటే మెషీన్లకే సమయం కేటాయిస్తే.. క్రియేటివిటీని కోల్పోతారు' అంటారు యాపిల్ సంస్థ సహ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్. ఉద్యోగపు ఒత్తిడిలో,డిజిటల్ స్క్రీన్లు, రేడియేషన్ల మధ్య ఆధునిక జీవనశైలికి తలొగ్గినా.. కంటిచూపును ఆరోగ్యంగా వుంచుకోవాలి. మన కళ్లను మనం ప్రేమించాలి. ఇది ప్రపంచ దృష్టి దినోత్సవ సందేశం.

# మారనున్న ఆ 26 రోడ్లు



విశాఖపట్టణం, : విశాఖపట్నంలో రోడ్ల సదుపాయాలను మెరుగు పరిచే దిశగా వీఎంఆర్డీఏ కీలక నిర్ణయం తీసుకుంది. రూ.174 కోట్లతో ఏడు రహదారులను నిర్మించనుంది. ఈ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలపగా.. వీఎంఆర్డీఏ టెండర్లను కూడా ఖరారు చేసింది. తాజాగా పనులు ప్రారంభించేందుకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ రహదారులను భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ఒత్తిడిని తగ్గించేందుకు నిర్మించనున్నారు.విశాఖపట్నంలో రహదారి మౌలిక సదుపాయాలకు సంబంధించి కీలకమైన అడుగు పడింది. రూ.174 కోట్లతో ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ టెండర్లను ఖరారు చేయటంతో పాటుగా నిర్మాణ పనులను ప్రారంభించింది. 27 కిలోమీటర్ల మేరకు ఈ రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానించే జాతీయ రహదారిపై ప్రయాణీకుల రద్దీని సులభతరం చేసేందుకు ఈ రోడ్లను నిర్మించనున్నారు. భోగాపురం చుట్టుపక్కల ప్రాంతాలైన భీమిలి, ఆనందపురం, గంభీరం, అడవివరం-సోంత్యం వంటి ప్రాంతాలలో ఈ రోడ్లు నిర్మిస్తున్నారు. వీఎంఆర్డీఏ , జీవీఎంసీ, రోడ్లు, భవనాల విభాగం సంయుక్తంగా ప్రతిపాదించిన 15 రోడ్లలో.. ఈ మేరకు ఏడు రోడ్లకు ప్రభుత్వం నుండి ఆమోదం లభించింది. వీటి పనులకు వీఎంఆర్డీఏ టెండర్లను ఖరారు చేసింది.2024లో విశాఖపట్నంలో జరిగిన సమీక్షా సమావేశంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కనెక్టింగ్ మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధికి అనుగుణంగా కనెక్టివిటీని మెరుగుపరచాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే కొన్ని నెలల క్రితం, ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా.. ప్రభుత్వం ఆమోదించింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా వీఎంఆర్డీఏ విశాఖపట్నంను అభివృద్ధి చేస్తుందని ఎఓఖీఆం చైర్మన్ ఎం. ప్రణవ్ గోపాల్ ఇటీవల వెల్లడించారు. ఇందులో భాగంగా విశాఖపట్నంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు కీలకమైన రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.మరోవైపు ఈ ఏడు రోడ్లు త్వరలో అందుబాటులోకి రాబోయే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ప్రయాణ ఒత్తిడిని తగ్గించే ముఖ్యమైన మార్గాలు. అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరగా చేరుకోవడానికి ప్రయాణికులకు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. మరోవైపు ఈ ఏడు రోడ్లను ఒకే ప్యాకేజీ కింద పూర్తిచేయాలని వీఎంఆర్డీఏను ప్రభుత్వం ఆదేశించింది. వీటి వ్యయం రూ. 100 కోట్లు దాటిన నేపథ్యంలోఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్స్ట్రక్షన్' కాంట్రాక్ట్ మోడల్ కింద ఏడు రోడ్లకు టెండర్లను ఒకే టెండర్‌గా పిలిచారు. తాజాగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు , వీఎంఆర్డీఏ అధికారులు సింహాచలం సమీపంలోని అడవివరం ప్రాంతంలో ఈ పనులకు శంకుస్థాపన చేశారు.అడవివరం - గండిగుండం.. చిప్పాడ - పోలిపిల్లి.. నేరెళ్లవలస - తాళ్లవలస.. బోయపాలెం - మంగమారిపేట.. పరదేశిపాలెం - గంభీరం.. శివశక్తి నగర్ - ఉడా హరిత ప్రాజెక్టు.. గంభీరం - హైవే.. వరకు 26 కిలో మీటర్ల మేరకు ఈ రహదారులను నిర్మించనున్నారు. ఇక రహదారుల నిర్మాణంలో భాగంగా ఇళ్లు, స్థలాలు కోల్పోయేవారికి టీడీఆర్ లు ఇస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. నిర్ణీత గడువులోగా ఈ రోడ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# మాగుడు గడ్డితో ఉపాధి, ఆదాయం

అనంతపురం, : మాగుడు గడ్డి కొరతతో సతమతమైన ఇద్దరు రైతులు, ఉమామహేష్, నజీర్‌లు ప్రభుత్వ రాయితీతో మొక్కజొన్న ఆధారిత మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించారు. ఇది విజయవంతంగా నడుస్తూ, తమ అవసరాలు తీర్చడమే కాకుండా 20 మందికి ఉపాధి కల్పిస్తోంది. హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాల నుండి భారీ డిమాండ్ ఉంది. ఈ కేంద్రం ద్వారా రైతులు మంచి ఆదాయం పొందుతూ, కలెక్టర్ ప్రశంసలు అందుకున్నారు.ఇద్దరు రైతులు తమ పొట్టేళ్లకు మేతకు మాగుడు గడ్డి కోసం ఇబ్బందిపడ్డారు. ఇతర ప్రాంతాల్లో గడ్డి కోసం తిప్పలుపడ్డారు. అప్పుడు స్థానికంగానే ఉత్పత్తి చేయాలనే ఆలోచనతో, ప్రభుత్వ రాయితీతో యంత్రాలు కొని, మొక్కజొన్న ఆధారిత మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించారు. ఇప్పుడు వారు దానిని విజయవంతంగా నడుపుతూ.. ఈ కేంద్రం ద్వారా కేవలం తమ అవసరాలు తీర్చుకోవడమే కాదు మరో 20 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. వీరు కూడా ఉపాధి, ఆదాయం పొందుతున్నారు.మాగుడు గడ్డి కోసం మొక్కజొన్న పంటను కోతకు రాకముందే పాల కంకి దశలోనే రైతుల నుంచి కొనుగోలు చేస్తారు. మొక్కజొన్న ఎకరా పంటను రూ.30 వేల నుంచి రూ.42 వేలకు తీసుకుంటారు. ఈ మొక్కజొన్న పంటను యంత్రాల సాయంతో నూర్పిడి చేస్తారు. అనంతరం దీనికి కొన్ని పోషకాలు కూడా కలుపుతారు.. దానిని మాగుడు గడ్డి బేల్స్‌గా మారుస్తారు. ఈ దీనిని పశువులు, పొటేళ్లకు దాణాగా వినియోగిస్తారు. ఈ మాగుడు గడ్డిని టన్ను రూ.6,500 నుంచి రూ.7 వేల వరకు ధర పలుకుతుంది. విడపనకల్లు మండలం కరకముక్కలకు చెందిన ఉమామహేష్, పాల్తూరుకు చెందిన నజీర్ మాగుడు గడ్డి ప్రాధాన్యతను గుర్తించారు. వారు ఆరు యంత్రాలు, మూడు ట్రాక్టర్లు కొనుగోలు చేసి, ఏడాదిలో పది నెలలపాటు మాగుడు గడ్డిని ఉత్పత్తి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు రూ.1.20 కోట్లు పెట్టుబడి పెట్టగా, రూ.45 లక్షలు రాయితీగా వచ్చింది. ప్రస్తుతం వారు నెలకు రూ.1.20 లక్షలు రుణ ఈఎంఐ చెల్లిస్తున్నారు. దీనితోపాటు, నెలకు రూ.1.5 లక్షలు నిర్వహణ ఖర్చుల కోసం వెచ్చిస్తున్నారు.ఈ మాగుడు గడ్డికి డిమాండ్ కూడా ఉంది.. హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి,
శ్రీకాళహస్తి, నెల్లూరు వంటి ప్రాంతాల్లోని రైతులు ఆర్డర్లు పెట్టి మరీ కొనుగోలు చేస్తున్నారు. దీనిని పశువులు, జీవాల మేతకు ఉపయోగించుకుంటున్నారు. అంతేకాదు అనంతపురం జిల్లా కలెక్టర్ కూడా ఈ మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రం గురించి తెలిసి రైతులను అభినందించారు. తాము గతంలో పశువుల, జీవాల మేత విషయంలో ఇబ్బంది పడ్డామని.. ఈ సమస్యకు పరిష్కారంగా ఇలా మాగుడు గడ్డి ఉత్పత్తి కేంద్రం దిశగా ఆలోచన చేశామన్నారు. తమ ప్రయత్నం ఫలించిందని.. ఈ మాగుడు గడ్డి ఒక బేల్ రెండు నెలలకుపైగా నిల్వ ఉంటుందని.. ఒకవేళ బేల్ విప్పితే వారం మాత్రమే వాడుకోవచ్చని తెలిపారు రైతులు. మొత్తం మీద ఇద్దరు రైతులకు వచ్చిన వినూత్న ఆలోచనతో వారు అవసరాలు తీరడంతో పాటుగా ఆదాయం కూడా వస్తోంది.. అలాగే మరికొందరికి ఈ కేంద్రం ద్వారా ఉపాధి కూడా కల్పిస్తున్నారు.

# ఎకరం రూ.177 కోట్లు

హైదరాబాద్, : హైదరాబాద్‌లోని రాయదుర్గం ప్రాంతంలో భూమి వేలం రికార్డు సృష్టించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఎకరానికి రూ.177 కోట్లు చొప్పున భూమి పలికింది. టీజీఐఐసీ నిర్వహించిన ఈ వేలంలో, మొత్తంగా ఏడు ఎకరాల 67 సెంట్ల భూమిని ఎంఎస్ఎన్ రియాలిటీస్ అండ్‌న్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేజిక్కించుకుంది. ఈ సంస్థ మొత్తం రూ.1,357 కోట్లకు ఈ భూమి సొంతం చేసుకుంది.టీజీఐఐసీ అధికారుల ప్రకారం, ఈ వేలం రూ.1,357 కోట్లతో పూర్తి అయింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీ, హైదరాబాద్ షెడ్యూల్డ్ ఏరియాలో భాగంగా ఉన్న ఈ ప్రాంతం, ఐటీ, ఫార్మా, బయోటెక్ వంటి కంపెనీల కార్యాలయాలకు అనుకూలంగా ఉంది. గతంలో రాయదుర్గంలో ఎకరానికి రూ. 100-120 కోట్ల వరకు పలికేవి. ఈ సారి భారీగా పెరిగాయి. ఈ వేలంలో పాల్గొన్న మరో కొన్ని సంస్థలు కూడా పోటీ పడ్డాయి, కానీ ఎంఎస్ఎన్ రియాలిటీస్ అత్యధిక బిడ్‌తో విజయం సాధించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఉన్న ఈ భూమి, టీజీఐఐసీ అభివృద్ధి చేస్తున్న ఇండస్ట్రియల్ పార్క్‌లో భాగం. వేలం ప్రక్రియలో మొత్తం 7.67 ఎకరాల భూమి వేలం వేశారు. ఎకరానికి రూ.177 కోట్లు ధర నిర్ణయమై, మొత్తం మొత్తంగా రూ.1,357 కోట్లు వసూలైంది. ఈ ధరలో భూమి అభివృద్ధి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యాలు కూడా చేరుతాయి. ఐటీ కారిడార్ మధ్యలో నాలెడ్జ్ సిటీ, ఫార్మా సిటీ, ఐటీ పార్కుల మధ్య ఈ స్థలం ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ప్లాన్. గత రెండు సంవత్సరాలుగా ఇక్కడ భూమి ధరలు రెండు రెట్లు పెరిగాయి. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి విపులమైన ఆదాయం లభించడంతో, మరిన్ని ఇన్‌ఫ్రా ప్రాజెక్టులకు మార్గం సుగమమవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఎంఎస్ఎన్ రియాలిటీస్ అండ్‌న్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ. ఈ సంస్థ గతంలో



కూడా రాయదుర్గం ప్రాంతంలో పెద్ద భూములు కొనుగోలు చేసి, కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాజెక్టులు అభివృద్ధి చేసింది. ఈ కొత్త భూమిపై ఐటీ పార్కులు, కార్పొరేట్ ఆఫీసులు నిర్మించే అవకాశం ఉంది. టీజీఐఐసీ ఎండీ శశాంక మాట్లాడుతూ.. తాజా ధర రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో మునుపటి రికార్డులను బద్దలు కొట్టిందని తెలిపారు. 2022లో కోకాపేట నియోపోలీస్‌లో జరిగిన వేలంలో ఎకరాకు రూ.100.75 కోట్లు గరిష్ఠ ధర పలికిన రికార్డును.. ఈ రాయదుర్గం నాలెడ్జ్ సిటీ వేలం అధిగమించింది. కొత్త రికార్డు ధర రూ.177 కోట్లు కావడంతో.. ఇది గత కోకాపేట ధర కంటే దాదాపు 75% అధిక వృద్ధిని సాధించినట్లు ఆయన వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం పారదర్శక, వ్యాపారానుకూల వాతావరణాన్ని నిర్మిస్తోందని.. పెట్టుబడిదారులు హైదరాబాద్ భవిష్యత్తుపై ఉంచిన నమ్మకానికి ఈ వేలం నిదర్శనమని శశాంక పేర్కొన్నారు. ఈ వేలాన్ని జేఎల్ఎల్ ఇండియా, ఎంఎస్టీసీ సంస్థల భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు.ఒకవైపు రాయదుర్గంలో వాణిజ్య భూములకు భారీ ధరలు పలకగా.. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్‌లో నివాస భూములు సైతం రికార్డు స్థాయి ధరలను నమోదు చేశాయి.

# సంక్షేమ పథకాలు కలిసొస్తాయా

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తిరిగి ఎన్నికలు ఎప్పుడు జరిగినా గట్టెక్కిస్తాయని భావిస్తున్నట్లుంది. అందుకే ఆయన పదే పదే సంక్షేమం పదాన్ని వల్లె వేస్తున్నారు. అభివృద్ధి అన్న మాట కంటే ఎక్కువగా సంక్షేమం అనే పదమే ఎక్కువ సార్లు ఆయన నోట వినిపిస్తుంది. గత పదిహేను నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసింది. పింఛన్లను నాలుగు వేల రూపాయలకు పెంచడంతో పాటు, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలకు ఉచిత బస్సు, ఆటో డ్రైవర్లకు పదిహేను వేల రూపాయలు వంటి పథకాలను అమలు చేశారు. వీటితో పాటు తల్లికి వందనంతో పాటు అన్నదాతకు అండగా నిలుస్తూ అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేశారు. సంక్షేమం విషయంలో చంద్రబాబు ను ఎవరూ తప్పుపట్ట లేరు. గత మూడు దఫాలుగా... నిజానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గత మూడు దఫాలు సంక్షేమం అమలు చేసిన దానికంటే ఎక్కువగా ఈ టర్మ్ లో అమలు చేసి చూపుతున్నారు. గతంలో మూడు దఫాలు ఆయన విజన్ తో పనిచేసేవారు. సంక్షేమం అనేది ఆయనకు లీస్ట్ ప్రయారిటీగా ఉండేది. రాష్ట్ర భవిష్యత్ అంటూ సుదూర దృష్టితో ఆలోచించి నిర్ణయాలు తీసుకునే వారు. కానీ ఈసారి మాత్రం చంద్ర బాబు నాయుడు అందుకు భిన్నంగా కనిపిస్తున్నారు. కార్యకర్తల సంక్షే మాన్ని కూడా పూర్తిగా పక్కన పెట్టేశారు. ఇప్పుడంతా సంక్షేమ మంత్ర మే ఆయన నోటి నుంచి వినిపిస్తుండటం ఒకింత పార్టీ నేతలకు ఆశ్చర్యం కలిగిస్తుంది. చంద్రబాబు నాయుడు తన పై ఉన్న అపవా దును చెరిపేసుకునే ప్రయత్నంలో ఉన్నట్లు కనిపిస్తుంది. ఎందుకంటే చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు అమలు చేయరు అన్న వారి నోళ్లను మూయించడానికే సంక్షేమాన్ని భారమైనా భుజానకెత్తుకున్నారంటున్నారు.అయితే సంక్షేమాన్ని అమలు చేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమే రెండోసారి విజయం సాధించారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలోనూ అనేక సంక్షేమ పథకాలను ఇబ్బడి ముబ్బడి గా అమలు చేసిన కేసీఆర్ ను కూడా ప్రజలు ఓడించారు.

## అవినాష్ రెడ్డికి ఉచ్చు..

కడప, : వివేకానంద కేసు కొత్త మలుపు తిరుగుతోందా? ఈ కేసు దర్యాప్తు మళ్లీ మొదటికి వస్తుందా? అవినాష్‌రెడ్డికి కష్టాలు పొంచి ఉన్నాయా? సుప్రీంకోర్టు తీర్పుతో సునీత మళ్లీ పిటిషన్ దాఖలు చేసేందుకు రంగం సిద్ధమైంది. కింది కోర్టు టైమ్ బాండ్ విధించి ఈసారి విచారణకు ఆదేశిస్తుందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు మళ్లీ మొదటికి వచ్చినట్టు కనిపిస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సునీత రెండు వారాల్లో పూర్తి వివరాలతో సీబీఐ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయనున్నారు. ఆమె పిటిషన్ దాఖలు చేసిన 8 వారాల్లోపు ట్రయల్ కోర్టు తన నిర్ణయాన్ని వెల్లడించనుంది. సునీత ప్రస్తావించబోయే అంశాలు బట్టి మళ్లీ సీబీఐ దర్యాప్తు కొనసాగించాలా? లేదా అనేది ఆధారపడి ఉంటుంది. ఒకవేళ న్యాయస్థానం సీబీఐ విచారణకు ఆదేశిస్తే అవినాష్‌రెడ్డి ఇబ్బందులు తప్పవని అంటున్నారు. ఈసారి అరెస్టు నుంచి ఆయన్ని ఎవరూ కాపాడలేరని అంటున్నారు. సునీత బాధిత కుటుంబం కావడంతో ఆమెకు అనుక లంగా తీర్పు రావచ్చని సునీత మద్దతుదారుల మాట. వివేకానంద కేసులో మళ్లీ సీబీఐ దర్యాప్తు అవసరమా? లేదా అన్నదానిపై క్లారిటీ ఇచ్చారు. సుప్రీంకోర్టులో సీబీఐ వివరణ ఇచ్చిం ది. న్యాయస్థానం ఆదేశిస్తే విచారణ చేసేందుకు తాము సిద్ధమేనని తెలిపింది. సునీత పిటిషన్‌పై మెరిట్స్ ఆధారంగా విచారించి నిర్ణయాన్ని వెల్లడిస్తామని పేర్కొంది న్యాయస్థానం. ఈ క్రమంలో సునీత తరపు న్యాయవాది సిద్ధార్థలుథ్రా తన వాదనలు వినిపించారు. న్యాయస్థానానికి అందజేశారు. నిందితులకు బెయిల్ రద్దుతోపాటు మళ్లీ దర్యాప్తు కోరుతున్నట్లు అడ్వకేట్ వివరించారు. ఈ క్రమంలో సునీత లాయర్‌కు న్యాయమూర్తి పలు ప్రశ్నలు సంధించారు. మీ అప్లికేషన్‌పై నిర్ణయం తీసుకునే వరకు ముందుకు సాగదన్నారు. ట్రయల్ పూర్తి కావడానికి దశాబ్దం పడుతుందని వ్యాఖ్యానించారు. ఈ కేసు విచారణ ఆరునెలల్లో ముగిస్తే తాము ఏదో ఒకటి ఆలోచిస్తా మన్నారు. చివరకు ఈ కేసు దర్యాప్తు సాగాలా? వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకునే అధికారం మళ్లీ సీబీఐ కోర్టుకి అప్పగించింది. పిటిషన్ వేయడానికి రెండువారాలు, దానిపై నిర్ణయం చెప్పడానికి న్యాయస్థానానికి ఎనిమిది వారాలు గడువు ఇచ్చింది సుప్రీంకోర్టు. దీని తర్వాత అవినాష్ రెడ్డితోపాటు పలువురు నిందితుల బెయిల్ రద్దు పిటిషన్లపై అప్పుడు విచారణ చేస్తామని పేర్కొంది

## గ్రేట్ నికోబార్ రచ్చ

న్యూఢిల్లీ, : భారతదేశం ఇండో పసిఫిక్ ప్రాంతంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి గ్రేట్ నికోబార్ దీవిలో రూ.72 వేల కోట్లతో భారీ ప్రాజెక్టును చేపట్టింది. ఈ ప్రణాళిక దేశ ఆర్థిక, రక్షణ అవసరాలను తీర్చడమే కాకుండా, చైనా విస్తరణకు చెక్ పెట్టే వ్యూహం అని కేంద్రం చెబుతోంది. అయితే, ప్రతిపక్షాలు, పర్యావరణవాదులు దీన్ని ఆదివాసీ సంస్కృతులకు, జీవవైవిధ్యానికి ముప్పుగా చూస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత తాజాగా రాసిన ఆర్టికల్‌తో ఈ వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. 2021లో ప్రారంభమైన ఈ ప్రణాళిక, నిత్తి ఆయోగ్ 2022లో ఆమోదించింది. అండమాన్ నికోబార్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏఎన్‌ఐఐడీసీవో) ద్వారా అమలు చేస్తున్న దీని ప్రధాన భాగాలు ఇంటర్నేషనల్ కంటైనర్ ట్రాన్‌షిప్‌మెంట్ టెర్మినల్ (ఐసీటీటీ), అంతర్జాతీయ విమానాశ్రయం, 450 మెగావాట్ గ్యాస్ ? సోలార్ ఎనర్జీ ప్లాంట్, 16వేల హెక్టార్లలో మెగా టౌన్‌షిప్. గలతీ బేలో జనాభా తక్కువగా ఉన్న ప్రదేశంలో ఐసీటీటీ నిర్మాణం, 2050 నాటికి 6.5 లక్షల మంది నివాసం ఉంటారని ప్రభుత్వం చెబుతోంది. ఇది హాంకాంగ్ మోడల్‌పై ఆధారపడి, కొలంబో, పోర్ట్ క్లాంగ్‌లతో సమాన దూరంలో ఉండటం వల్ల వాణిజ్యానికి అనుక లం. 2027?28 నాటికి మొదటి దశ పూర్తి చేయాలని లక్ష్యం, 2025 జూలైలో ఎన్‌జీటీకి నివేదిక సమర్పించారు.గ్రేట్ నికోబార్ మలాక్కా స్ట్రెయిట్ ప్రవేశ ద్వారానికి సమీపంలో (సిక్స్ డిగ్రీ చానల్), ప్రపంచ వాణిజ్యంలో 30?40% రవాణా జరిగే ప్రాంతం. చైనా 80% చమురు దిగుమతులు ఇక్కడి ద్వారా జరుగుతాయి, బంగాళాఖాతం, హిందూ మహాసముద్రంలో ప్రభావం పెంచుకోవడానికి 'స్ట్రింగ్ ఆఫ్ పెరల్స్' వ్యూహంలో భాగంగా హమ్బంటోటా ( లంక), చిట్టాగాంగ్ (బంగ్లాదేశ్), క్యాక్కుయుక్?వ్యూ (మయన్మార్), కోకో ఐలాండ్స్‌లో మిలిటరీ స్థావరాలు నిర్మిస్తోంది. ఇండోనేషియాలో సుందా, లాంబోక్ స్ట్రెయిట్‌ల సమీపంలో చైనా నౌకాస్థావరాలు ఏర్పాటు చేస్తోంది. ఈ నేపథ్యంలో, గ్రేట్ నికోబార్‌లో డీప్ సీపోర్ట్, ద్యూయల్?యూజ్ విమానాశ్రయం (సివిల్?డిఫెన్స్) నిర్మించడం భారత్‌కు మలాక్కా సందిపై పట్టు దొరుకుతుంది. విశాఖపట్నం ఏకైక తూర్పు నావల్ బేస్‌పై ఒత్తిడి తగ్గుతుంది, ఫిజీ, జపాన్‌తో కనెక్టివిటీ పెరుగుతుంది. 'నెక్లెస్ ఆఫ్ డైమండ్స్'గా అండమాన్?నికోబార్‌ను చూస్తూ, ఈ ప్రాజెక్టు భారత్ 'ఆక్ట్ ఈస్ట్' పాలసీ, ఏజీఏఆర్ డాక్ట్రిన్‌కు బలం. ఇప్పటికే బాజ్ నావల్ ఎయిర్ స్టేషన్ ఉంది,

ఇది చైనా ప్రభావానికి ప్రతివ్యూహంగా పనిచేస్తుంది. 900 చదరపు కి.మీ. విస్తీర్ణంలో రెండు జాతీయ పార్కులు (క్యాంప్‌బెల్ బే, గలతీ) ఉన్న దీవి, 800కి పైగా వృక్ష జాతులు, నికోబార్ మెగాపోడ్ పక్షి, లెదర్‌బ్యాక్ తాబేళ్లు, మొసళ్లు ఇక్కడ జీవిస్తాయి. ప్రాజెక్టు 15% అడవులను(8.5 లక్షల నుంచి 58 లక్షల వృక్షాలు) నరికితే, కోరల్ రీఫ్‌లు, మెరైన్ ఎకోసిస్టమ్ దెబ్బతింటాయి. డ్రిల్లింగ్, ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణాన్ని దెబ్బతీస్తాయి, పక్షులు, జంతువుల వలసలు ఆటంకపడతాయి. షాంపెన్ (పీవీజీటీ, 200?300 మంది), నికోబారీస్ తెగలు (1,761 మంది) జీవనోపాధి అడవులపై ఆధారపడి ఉంది. 2004 భూకంపం తర్వాత నికోబారీస్ గ్రామాలు క లిపోయి, తిరిగి స్థిరపడాలని ఆశలు పెట్టుకున్నారు, కానీ ప్రాజెక్టు భూములు ఆ ప్రాంతాల్లోనే ఉన్నాయి. ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ (ఎఫ్ఆర్ఏ) 2006, ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ 2013 ఉల్లంఘన అవుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ (ఎస్ఐఏ)లో తెగలు పాల్గొనలేదు. ట్రైబల్ కౌన్సిల్ రద్దు చేసింది. సీస్మిక్ జోన్‌లో ఉండటం వల్ల భవిష్యత్ విపత్తులకు దీని రూపం మారవచ్చు. ఈ ప్రాజెక్టు భారత్‌కు వాణిజ్య హబ్‌గా, రక్షణ బలంగా మారవచ్చు, సింగపూర్, కొలంబో పోర్టులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. చైనా 'స్ట్రింగ్ ఆఫ్ పెరల్స్'కు ప్రతిస్పందనగా ఇది ఇండో?పసిఫిక్‌లో క్వాడ్ (భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా) లక్ష్యాలకు సహాయపడ ుతుంది. అయితే, పీవీటీజీల జీవన విధానం, ఏకైక జీవవైవిధ్యం కాపాడాలి. ప్రభుత్వం ట్రైబల్ ఇన్‌పుట్ తీసుకుంటే, గ్రీన్ టెక్నాలజీ (సోలార్, ఎకో?ఫ్రెండ్లీ పోర్ట్) అమలు చేస్తే సమతుల్యత సాధ్యం.

# సమాజం కోసం తమ వంతుగా





వృత్తి బాధ్యతల్లో తలమునకలవుతున్నా కొంతమంది సమాజ సేవ కోసం ప్రత్యేక సమయం కేటాయిస్తారు. మానవతకు అద్దం పట్టే పనులు చేస్తారు. అలాంటి వారిలోని వారే ఈ ముగ్గురు వ్యక్తులు. తెలంగాణ ఆర్‌టిసిలో కండక్టర్, డ్రైవర్, స్టోర్ అటెండర్ బాధ్యతల్లో ఉన్న అనిత (48), సత్యనారాయణ (60), రాములు ఎవరికి వారే విశేష వ్యక్తిత్వం గలవారు. వారి సేవకి డిపార్ట్‌మెంట్ నుండే కాక, రాష్ట్ర ప్రభుత్వం నుండి క డా సత్కారాలు అందుకున్నారు. ఖమ్మం డిపోకి చెందిన పొద్దుటూరి అనిత, తలసేమియా బాధిత పిల్లల కోసం స్వయంగా ఒక సంస్థనే నడిపిస్తున్నారు. రెండు దశాబ్దాల క్రితం తన జీవితంలో జరిగిన ఓ సంఘటన ఆమెని ఈ సేవకి సిద్ధం చేసింది. తలసేమియాకి గురైన తన బంధువుల బిడ్డని కాపాడుకునేందుకు ఆ కుటుంబం పడిన కష్టాలు ఆమె స్వయంగా చూసింది. 'ఆ సమయంలో నేను ఏమీ చేయలేకపోయాను. ఆ తల్లిదండ్రులను మాత్రం ఎప్పటికీ మర్చిపోలేను. అప్పుడే బిడ్డ ఆరోగ్యం కోసం ఏ కుటుంబం ఇంతలా బాధపడక డదని నిర్ణయించుకున్నాను' అని అనిత ఆ రోజులని గుర్తు చేసుకున్నారు. 2010లో అనిత, 'సంకల్ప్' పేరుతో ప్రారంభించిన సంస్థ ద్వారా వందలాది రక్తదాన శిబిరాలు నిర్వహించారు. తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు రక్తం, ఔషధాలు ఉచితంగా సరఫరా చేస్తున్నారు. తనకు చేదోడువాదోడుగా భర్త రవిచంద్ర క డా ఏకమయ్యారు. సంస్థ అందించే సాయంతో 248 చిన్నారులు తమ జీవితాలను బాగు చేసుకుంటున్నారు. ఆ పిల్లల బాగోగుల కోసం అనిత స్వయంగా వారు ఉండే గ్రామాలకు వెళ్లి మరీ సాయం చేస్తారు. సమయానికి రక్తమార్పిడి జరిగేలా చూస్తారు. పిల్లల వైద్యం కోసం తక్కువ ఖర్చుతో క డిన ఎముక మజ్జ మార్పిడి కోసం వివిధ ఆస్పత్రులతో చర్చలు జరపడం అనిత దినచర్యలో ఒకటి. ఆమె చేసిన సేవలకు ప్రతిఫలంగా ఇప్పటికి 12 మంది పిల్లలు కొత్త జీవితాన్ని పొందారు. నిధులు కొరత వచ్చినప్పుడు తన సొంత జీతం నుంచి ఖర్చు చేసేందుకు క డా అనిత వెనుకాడరు. కరీంనగర్ ఆర్టీసీ వర్క్‌షాప్‌లో స్టోర్ అటెండర్‌గా పనిచేసే పుల్లె సత్యనారాయణ పగలంతా వర్క్‌షాప్‌లో పనులు చేస్తారు. సాయంత్రం అయ్యేసరికి తన మోపెడ్‌పై మొక్కల సంచులు పెట్టుకుని నగరం అంతా తిరుగుతారు. బాల్యం నుంచి మొక్కల నాటడం అభిరుచిగా పెట్టుకున్న సత్యనారాయణకి ఇప్పుడది దినచర్యగా మారింది. దత పదేళ్లలో లక్షకి పైగా మొక్కలు నాటారు. మొక్కలు నాటడంతోనే అతని పని అయిపోదు. అవి చిగురించేంత వరకు బాధ్యత తీసుకుంటారు. స్వయంగా వాటికి నీళ్లు పోస్తారు. చుట్టూ డ్రిల్స్ అమరుస్తారు. ఇవన్నీ సొంత డబ్బులతోనే చేస్తారు. అతను నాటిన మొక్కలు ఇప్పుడు కరీంనగర్‌లో చాలాచోట్ల కనిపిస్తాయి. మొక్కల పెంపకం, పర్యావరణ సంరక్షణపై తన మోపెడ్‌పై లౌడ్‌స్పీకర్ ద్వారా ప్రచారం క డా చేస్తారు.

సికింద్రాబాద్ కంటోన్మంట్ డిపార్ట్‌మెంట్ డ్రైవర్ రాములు, పగలు విధుల్లో సాయంత్రాలు కళారంగ బాధ్యతల్లో తీరిక లేకుండా గడుపుతున్నారు. 2019లో మహాకవి సి నారాయణరెడ్డి పేరుతో కళాపీఠం ప్రారంభించారు. అందులో సాంస్కృతిక కార్యక్రమాలు, పలు సామాజిక సేవలకు పెద్ద పీట వేస్తున్నారు. ప్రతి ఏడాది వివిధ జిల్లాల నుంచి పది మంది కవులను సత్కరించడం విధిగా పెట్టుకున్నారు. అలాగే ఆర్టీసీ డ్రైవర్‌గా రిటైర్ అయి, యాక్సిడెంట్ ఫ్రీ హిస్టరీ వున్న వారిని ప్రత్యేకంగా సత్కరిస్తారు. ఈ ఏడాది జూన్‌లోనే సికింద్రాబాద్ డిపో నుంచి 11 మంది డ్రైవర్లని రవీంద్ర భారతిలో సత్కరించారు. రాములు గురించి ఇంతవరకు చెబితే సరిపోదు. కొన్ని సంవత్సరాలు వెనక్కి వెళితే అంటే 2001లో తన సొంత జిల్లా నాగర్ కర్నూల్‌లోని రాచేపల్లి

ప్రభుత్వ బడిని దత్తత తీసుకున్నారు. ఏడాదికి రెండు సార్లు బట్టలు, పుస్తకాలు, పంపిణీ చేస్తున్నారు. కళారంగ ప్రయాణంలో 55 మంది కవులు, రచయితలను సత్కరించిన రాములు, సినారె 100వ పుట్టినరోజు కల్లా 100 మందిని పురస్కారాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ముగ్గురూ తమ విధి నిర్వహణ ముగిసిన క్షణం నుండే ఇలా సేవారంగంలో నిమగమవ్వడం ఎంతో ఆదర్శనీయం. అనుసరణీయం.

## ఇంజనీరింగ్ కాలేజీల ఫీజులు.. అడ్డగోలుగా వసూళ్లు..

హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజనీరింగ్ సహా ఇతర ప్రొఫెషనల్ కాలేజీల్లో ఫీజుల నిర్ధారణకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మార్గదర్శకాలు ఉత్తుత్తి కొలమానాలను తలపిస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం జారీ చేసిన సవరణ నిబంధనలను పక్కనబెట్టి తూతూమంత్రం గా ఫీజులను నిర్ధారిస్తున్నట్టుగా తెలుస్తోంది. ఫీజుల నిర్ధారణ కోసం సోమవారం నుంచి ప్రారంభమైన కాలేజీల పునర్విచారణ నామ్‌కేవాస్తేగా సాగుతుంది. ప్రభుత్వం సవరించిన నిబంధనల ప్రకారం కాలేజీల్లో ఏమున్నాయి ఏం లేవో తేల్చి ఫీజులను ఖరారు చేయకుండా కాలేజీలు ఇచ్చిన నివేదికలనే బేస్ చేసుకొని విచారిస్తున్నట్టు తెలుస్తోంది. ఇంజనీరింగ్ కాలేజీల ఫీజులపై తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్‌సీ) పునర్విచారణ నుంచి ప్రారంభమైంది. మొత్తం 160 ఇంజనీరింగ్ కాలేజీల ను సెప్టెంబర్ 3 వరకు పునర్విచారణ చేయనున్నారు. అయితే తొలిరోజై 20 కాలేజీలను పిలువగా, అందులో 17 కాలేజీలను టీఏఎఫ్ఆర్‌సీ అధికారులు విచారించి నట్టు తెలిసింది. మరో మూడు కాలేజీలు గైర్హాజరయ్యాయి. విచారణకు పిలిచిన కాలేజీల ఫీజులపై ఎలాంటి విచారణ జరగలేదని పలు కాలేజీల యా జమాన్యాలు తెలిపాయి. అయితే ఆయా కా లేజీల నుంచి టీఏఎఫ్ఆర్‌సీ అధికారులు గతంలో సమర్పించిన ఆడిటింగ్ నివేదికలు అసలైనవేనని అఫిడవిట్లు తీసుకొని పంపించేశారు. ప్రొఫెషనల్ కాలేజీల్లో ఫీజుల నిర్ధారణకు ప్రభుత్వం జారీచేసిన నిబంధనలు

పక్కకేనన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ మార్గదర్శకాలు ఇప్పుడు వర్తించవని, వచ్చే బ్లాక్ (మూడేళ్లు) పీరియడ్‌కు వర్తిస్తాయని ఓ కీలక అధికారి పేర్కొన్నారు. మళ్లీ కోర్టు తీర్పు ఆధారంగా నడుచుకుంటామని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ముందుకెళ్తామంటూ వ్యాఖ్యానించారు. దీంతో కాలేజీల యాజమాన్యాల్లో గందరగోళం తలెత్తనున్నది. అయితే ఇంత కసరత్తు చేసి ఏం ప్రయోజనమన్న వాదనలు వినిపిస్తున్నాయి.



ఫీజుల పెంపుపై సర్కారు ఇటీవలే కీలక ఆదేశాలిస్తూ జీవో నంబర్ –33ను జారీచేసింది. కళాశాలలు సమర్పించే అకౌంట్లతో పాటు, మౌలిక వసతులు, ఫ్యాకల్టీ, కాలేజీ ర్యాంకింగ్, విద్యాప్రమాణాలను పరిగణనలోకి తీసుకొని ఫీజులను నిర్ధారించాలన్నది. కానీ అవేమీ పట్టించుకోకుండా కేవలం కాలేజీల నుంచి అఫిడవిట్లను మాత్రమే తీసుకుంటున్నారు. విద్యార్థుల హాజరు,

అకడమిక్ పనితీరు, ఫేషియల్ రికగ్నిషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు, రీసెర్చ్, పరిశోధనలు, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, రీసెర్చ్ ఆర్టికళ్ల ప్రచురణ, అవార్డులు, ప్లేస్మెంట్స్, జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్ పరిశీలించిన తర్వాతే ఫీజులను నిర్ధారించాలన్నది. అకౌంట్స్, ఆడిటింగ్ నివేదికలు సరైనవేనని అఫిడవిట్ సమర్పించాలంది. తప్పులు లెక్కలు, సమర్పించిన కాలేజీలపై చట్టపరంగా చర్యలు తప్పవని జీవోలో హెచ్చరించింది. అయితే సోమవారం కాలేజీల నుంచి కేవలం అఫిడవిట్లు మాత్రమే తీసుకున్నట్టు తెలిసింది.

## అసత్య ఆరోపణలు మానుకోవాలి

మంథని,: మంథని గౌడ సంఘం అని చెప్పుకుంటున్న నాయకులు నాపై చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని గంగపురికి చెందిన తాటి సమ్మయ్య గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాను దొంగ లెటర్ ప్యాడ్ తయారుచేసి ఐడి కార్డులను తొలగించినట్లు ఆరోపణలు చేసిన గౌడ సంఘం నాయకులు వాటిని నిరూపించేందుకు వారి దగ్గర ఆధారాలు ఉంటే చూపించాలని ఆయన తెలిపారు. అంతేకాకుండా తాము పాసుబుక్కులతో పాటు ఇతర బుక్కులను దాచిపెట్టినట్టు ఆధారాలు ఉంటే బయటపెట్టాలని వారు కోరారు. ఆధారాలు లేని మాటలు మాట్లాడి వ్యక్తులను ఇబ్బందులకు గురి చేయవద్దని వారు పేర్కొన్నారు సంఘానికి నష్టం కలిగే విధంగా చేసిన వారిపై ప్రశ్నిస్తే సంఘ సభ్యులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రకటనలు చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు. మరోసారి తమపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు

## మధిర ఆర్టీసీ ఉద్యోగులకు ప్రగతి చక్ర పురస్కారాలు

మధిర: ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి తోడ్పడే ప్రతిభను ప్రోత్సహిస్తూ ఖమ్మం రీజియన్ పరిధిలోని ఏడు డిపోల్లో డ్రైవర్లు, కండక్టర్లతో పాటు మెకానిక్, సిబ్బందికి అవార్డుల ప్రధాన కార్యక్రమంమధిర డిపోలో నిర్వహించారు. మధిర ఆర్టీసీ డిపోలో ప్రగతి చక్ర పురస్కార అవార్డులను ఖమ్మం రీజినల్ మేనేజర్ హరి రామ్ అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ స ంస్థను ప్రగతి పథంలో నడిపించడం ఉద్యోగుల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఖమ్మం రీజియన్‌లో ఏడు డిపోలలో సిబ్బంది ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. ఇలాంటి ఉద్యోగులు ఉండడం వల్లే సంస్థకు గుర్తింపు, ప్రయాణికులకు సుఖ ప్రయాణం జరుగుతా యన్నారు. ఈ కార్యక్రమంలో మరి డిపో మేనేజర్ శంకర్రావు, డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, అకౌంట్ ఆఫీసర్ జోస్నా, పర్సనల్ ఆఫీసర్ సంపత్ కుమార్, ఉమ్మడి ఖమ్మం సిబ్బంది పాల్గొన్నారు.

## భూసారాన్ని దెబ్బతీస్తున్న పాలిథిన్




భూసారాన్ని దెబ్బతీస్తున్న పాలిథిన్ వినియోగాన్ని తగ్గించాలని కోరుతున్నా అధికారులు క్షేత్రస్థాయిలో వాటి వినియోగాన్ని నియంత్రించలేక పోతున్నారు. ఇందుకు ఉద్యమ తరహా మార్పు అవసరమని పర్యావరణ వేత్తలు అభిప్రాయపడుతున్నారు.

స్వచ్ఛభారత్ అమలు చేస్తున్నా గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగంపై నిసేధం అమలు కాకపోవడంతో తీవ్ర కాలుష్యం ఏర్పడుతోంది. అయితే కరోనా ఎఫెక్ట్‌తో ప్రపంచం మొత్తంగా పర్యావరణహితంగా ప్లాస్టిక్ వాడకమూ తగ్గింది. ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలను జార విడుస్తున్న కారణంగా భూమిలో అవి కరగక కాలుష్యం ఏర్పడుతోంది. భూమిలో అది చేరి వాతావరణ కాలుష్యాన్నిపెంచుతోంది. కేన్సర్ వ్యాధి వ్యాప్తికి, వాతావరణం కాలుష్యానికి కారణమౌతున్న ప్లాస్టిక్‌పై ప్రభుత్వం నిషేధం విధించింది. గ్రామాల పరిధిలో ప్లాస్టిక్ వినియోగం రోజురోజుక పెరిగిపోతోంది. దీనికితోడు చెత్త శుద్ధి లోపించడంతో ప్రధాన రహదారుల్లో దుర్వాసన వెదజల్లుతోంది. పెళ్లిళ్లు, పండుగలు, పార్టీల్లో విచ్చలవిడిగా ప్లాస్టిక్ గ్లాసులు, కవర్ల ను వినియోగిస్తున్నారు. వినియోగం అనంతరం రహదారులు, ఖాళీ ప్రదేశాల్లో గుట్టలుగా పడేసి చేతులు దులుపుకుంటున్నారు. వాతావరణాన్ని కలుషితం చేసి మన ప్రాణాలను హరిస్తున్నాయన్న విషయం గుర్తించ లేకపోతున్నాం.

గుట్టలు గుట్టలుగా పడిఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను ఆహారంగా భావించి తింటున్న పశువులు, జంతువులు మృత్యువాత పడుతున్నాయి. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, సీసాలను తరచూ వినియోగిస్తూ కేన్సర్ వ్యాధి సోకే లక్షణాలు అధికంగా ఉన్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చిన్న పిల్లలకు క డా సోకే అవకాశం అధిక శాతం ఉందని సూచిస్తున్నారు. వినియోగం విపరీతంగా పెరిగి పోవడంతో కాలువలు, డ్రెయిన్లు, ఖాళీ ప్రదేశాలు, డంపింగ్‌యార్డుల్లో గుట్టలు గుట్టలుగా ప్లాస్టిక్ కవర్లు పేరుకుపోతున్నాయి. డిస్పోజల్ వస్తువుల అమ్మకాలు విపరీతంగా పెరిగాయి. దీంతో పలువురు వ్యాపార స్తులు టన్నుల కొద్ది నిల్వ చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. పలువురు వ్యాపారులు షాపుల ముందు, ఆరుబయట గుట్టలుగా పేర్చి విక్రయాలు నిర్వహిస్తున్నారు. ఆఖరకు కాఫీ హోటళ్లలో క డా ప్లేట్లలో అరటి, ఇతర ఆకులకు బదులుగా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్నారు. ఆహార పదార్థాలు ప్యాకింగ్‌కు సైతం వీటిని వాడుతున్నారు. పర్యావరణా నికి తీవ్ర విఘాతం కలిగిస్తున్న ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై జిల్లా కలెక్టర్ తహశీల్దార్లకు పూర్తి అధికారాలు ఇచ్చారు. అమ్మినా, కొనుగోలు చేసినా, వినియోగించినా, ఎక్కడబడితే అక్కడ వేసినా రూ.ఐదు వేల నుంచి రూ.25 వేల వరక జరిమానా విధిస్తారు. విక్రయ షాపులపై దాడులు చేసి వస్తువులను స్వాధీనం చేసుకోవడం, షాపులను సీజ్ చేయడం వారిపై కేసులు నమోదు చేసే అధికారం తహశీల్దార్లకు ఉంది. ముడుపులకు లొంగి చూసీ చూడనట్లు వ్యవహరించడం పరిపాటిగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. మార్కెట్‌లో పేపర్ గ్లాసులు, పేపర్ కవర్లు, ప్లేట్లు దర్శనమిస్తున్నా వివాహాది శుభకార్యాల్లో క డా ఎలాస్టిక్ వాడకం ఎక్కువగా ఉంటుంది. దీనిపై మరలా అధికారులు విస్తృత ప్రచారం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్లాస్టిక్ నిషేధ ఆజ్ఞలు అమల్లో ఉన్నా అమలు కావడం లేదు. అధికారుల ఉదాశీనత, వినియోగదారుల అవగాహనలేమితో విచ్చల విడిగా వినియోగం కొనసాగుతూనే ఉంది. దీంతో టన్నుల కొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ఎక్కడ చూసినా కాలువలు, డ్రెయిన్లు వీటితో నిండిపోతున్నాయి. హరిత ఉద్యమం లాగే ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమంగా సాగితే తప్ప నిషేధం అమలు జరగదని అంటున్నారు.

## టార్గెట్ గొట్టిపాటి..

ఒంగోలు: వైయస్సార్ కాంగ్రెస్ అధినేత ప్రకాశం జిల్లాపై దృష్టి పెట్టారు. ప్రధానంగా అద్దంకి నియోజకవర్గం పై ఫుల్ ఫోకస్ పెట్టారు. అక్కడ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హవాకు బ్రేక్ వేయాలని చూస్తున్నారు. సమర్థుడైన నాయకుడిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా తేవాలని చూస్తున్నారు. 2029 ఎన్నికల్లో గొట్టిపాటి రవికుమార్ ను ఓడించే నేతను తేవాలన్నది జగన్మోహన్ రెడ్డి ప్లాన్. ఈ క్రమంలో సీనియర్ నేత కరణం బలరామకృష్ణమూర్తి సేవలను వినియోగించుకోవాలని చూస్తున్నారు. ఎలాగైనా 2029లో అసెంబ్లీలో గొట్టిపాటి రవికుమార్ అడుగుపెట్టక దదు అన్నది జగన్మోహన్ రెడ్డి ప్లాన్. అద్దంకి అంటే ముందుగా గుర్తుకొచ్చేది కరణం బలరాం. ఆ నియోజకవర్గంలో తనకంటూ ఒక ముద్ర చాటుకుంటూ వచ్చారు. కానీ గొట్టిపాటి రవికుమార్ కు బ్రేక్ వేయలేకపోయారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన రవికుమార్ వరుసగా ఐదు సార్లు గెలుస్తూ వచ్చారు. అద్దంకిలో అయితే నాలుగు సార్లు వరుస విజయంతో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. రెండున్నర దశాబ్దాలుగా అక్కడ రాజకీయాలను శాసిస్తున్నారు. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కొరకరాని కొయ్యగా మారిపోయారు. అందుకే రవికుమార్ హవాకు బ్రేక్ వేయాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. 2004లో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు గొట్టిపాటి రవికుమార్ తొలిసారిగా మార్టూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2009 పునర్విభజనతో మార్టూరు అద్దంకిగా మారింది.

## నేరం చట్టబద్ధమౌతున్న కాలంలో

ప్రభుత్వాలు, పాలనా వ్యవస్థలు, చట్టాలు, న్యాయ వ్యవస్థ-ఇవన్నీ సమాజంలో సామాన్యులకి నేరస్తుల నుండి, దుర్మార్గాల నుండి రక్షణ కల్పించడానికి ఏర్పడ్డాయని మనం పుస్తకాల్లో చిన్నప్పుడు చదువుకున్నాం. ఇప్పుడు బిజెపి పాలనలో దీనిని తిరగ రాయాల్సిన పరిస్థితి వస్తోంది. ఇప్పుడు బిజెపి-పాలిత రాష్ట్రాల్లో నేరాలను చట్టబద్ధం చేస్తున్నారు. కొన్ని కోర్టు తీర్పులు కూడా ఇదే కోవలో వెలువడుతున్నాయి. ఇటీవల సుప్రీం కోర్టు ఎన్.సి.ఇ.ఆర్.టి పాఠ్యపుస్తకాల్లో న్యాయ వ్యవస్థలో అవినీతి గురించి రాసిన భాగాలను తొలగించాలంటూ ఆదేశాలిచ్చింది. మొత్తం న్యాయ వ్యవస్థనే అప్రదిష్ట పాలు చేసేదిగా ఉన్న ఆ భాగాలను సిలబస్‌లో చేర్చడం మీద మండిపడింది. అంతవరకూ అర్థం చేసుకోవచ్చు. కాని న్యాయ వ్యవస్థ నిష్పాక్షికతను, రాజ్యాంగ బద్ధతను ప్రశ్నార్థకం చేస్తున్న తీర్పులు వెలువడడం లేదా? ముఖ్యంగా బిజెపి-పాలిత రాష్ట్రాల్లో మానభంగం కేసుల్లో నిందితులకు బెయిల్ అలవోకగా లభించడం, మరోపక్క ప్రజాస్వామ్య బద్ధంగా తమ నిరసనను తెలియజేసినందుకు ఉపా చట్టం కింద నిర్బంధించిన వారికి ఏళ్ళ తరబడి బెయిల్ రాకపోవడం వంటివి పరిపాటి అయిపోలేదా?తాజాగా చత్తీస్‌గఢ్ హైకోర్టు ఒక మానభంగం కేసులో వెలువరించిన తీర్పు న్యాయాన్నే అవహేళన చేసేవిధంగా ఉంది. 2004 లో నమోదైన కేసు విషయంలో ఇన్నేళ్ళ తర్వాత ఇప్పుడు తీర్పు వెలువడింది. ఇంత ఆలస్యం జరగడమే ఒక అన్యాయం. కాగా ఆ తీర్పు కూడా అన్యాయంగానే ఉంది. వాసుదేవ్ గోండ్ అనే వ్యక్తి ఒక మైనర్ బాలికను ఎత్తుకుపోయి మానభంగం చేశాడన్నది ఆరోపణ. అత్యంత క్రూరంగా నిందితుడు ఆ అమ్మాయి కాళ్ళు, చేతులు కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత అతడు ఆ అమ్మాయిని గదిలో పెట్టి బంధించాడు. చాలా సేపు తర్వాత గాని ఆ అమ్మాయి అక్కడుందన్న సంగతిని తల్లిదండ్రులు కనుక్కో లేకపోయారు.జిల్లా కోర్టు నిందితుడిని నేరస్తుడిగా పరిగణించింది. కాని ఈ నేరం కింద ఉన్న కనీస శిక్షను మాత్రమే. అంటే, ఏడు సంవత్సరాల జైలుశిక్షను మాత్రమే విధించింది. ఏడాది తిరగకుండానే అతగాడు బెయిల్‌పై బైటకు వచ్చాడు. అతడి అప్పీలును హైకోర్టు 20 ఏళ్ళ తర్వాత మాత్రమే విచారించింది. అంటే ఈ కాలమంతా నేరస్తుడు దర్జాగా బైట తిరుగుతున్నాడు.వైద్య నిపుణుల నివేదిక చాలా స్పష్టంగా మానభంగం జరిగినట్టు ధృవీకరించింది. కాని హైకోర్టు చాలా విచిత్రంగా ఆ బాలిక కన్యత్వం చెడినట్టు ఎక్కడా నిర్ధారణ కాలేదు గనుక జరిగినది మానభంగం కాదని, కేవలం అందుకోసం జరిగిన ప్రయత్నం మాత్రమేనని చెప్పి శిక్షా కాలాన్ని సగానికి తగ్గిస్తూ తీర్పు చెప్పింది.గతంలో ఎన్నో కేసుల్లో సుప్రీం కోర్టు తీర్పులు ఇచ్చినవి ఉన్నాయి. పాక్షిక ప్రవేశం జరిగినా దానిని మానభంగంగానే పరిగణించాలని చట్టాలు స్పష్టంగా చెప్తున్నాయి. కాని చత్తీస్‌గఢ్ హైకోర్టు తీర్పు వాటికి పూర్తి భిన్నంగా వెలువడింది. న్యాయ వ్యవస్థలో సైతం ఎంతగా పితృస్వామ్య దురహంకారం పేరుకు పోయిందో ఈ తీర్పు ఒక ఉదాహరణగా ఉంది. కామంతో కళ్ళు మూసుకు పోయిన మృగాలకు వత్తాసు పలికేలా ఈ తీర్పు ఉంది.ఇక కుల దురహంకార హత్యల ఉదంతాలు ఇటీవల కాలంలో పెరిగిపోవడాన్ని మనం చూస్తూనే వున్నాం. తాజాగా మన రాష్ట్రంలో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగిన హత్య ఇందుకు ఉదాహరణ. అయితే, గుజరాత్‌లోని బిజెపి ప్రభుత్వం కులదురహంకారులకు ఊతం ఇచ్చేలా చట్టసవరణకు పూనుకుంది.గుజరాత్ వివాహ రిజిస్ట్రేషన్ చట్టం 2006ను సవరించడానికి గుజరాత్ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఆ ప్రతిపాదన ప్రకారం వివాహం చేసుకోబోయే వారు తమ దరఖాస్తులో తల్లిదండ్రులకు తమ వివాహం గురించి తెలియజేసినట్టు ధృవీకరించాలి. అంతే కాదు, అధికారులు ఆ విషయాన్ని ఆ తల్లిదండ్రులతో ముందుగా ఆ విషయాన్ని గురించి మాట్లాడి వారిని అప్రమత్తం చేయాలి. యుక్తవయస్సు వచ్చినవారు తమ జీవిత భాగస్వాములను స్వేచ్ఛగా ఎంచుకునే హక్కును ఈ సవరణ ద్వారా నిరాకరించడానికి గుజరాత్ ప్రభుత్వం పూనుకుంది. లవ్ జిహాద్‌ను నివారించడానికే ఈ సవరణ తెస్తున్నట్టు ఒక మంత్రివర్యులు చెప్తూ సమర్థించుకున్నారు.లవ్ జిహాద్ అనేదే మతాంతర వివాహాలను అడ్డుకోడానికి హిందూత్వ వాదులు ముందుకు తెచ్చిన ప్రచారం. ఈ దేశంలో కులంతో, మతంతో నిమిత్తం లేకుండా యువజనులు తమ వివాహం విషయంలో స్వేచ్ఛగా నిర్ణయించుకునే హక్కు కలిగివున్నారు. కాని మనువాదుల హిందూత్వ సిద్ధాంతం ఆ హక్కును కాలరాసి విద్వేషాలను రెచ్చగొట్టడానికి లవ్ జిహాద్ ప్రచారం చేపట్టింది. ఇప్పటికే చాలా జంటలు వీళ్ళ దుర్మార్గానికి బలైపోయారు.ఇప్పుడు మతాంతరమే గాక కులాంతర వివాహాలు సైతం జరగకుండా చూసేందుకు ఏకంగా ప్రభుత్వమే గుజరాత్‌లో ఈ చట్టాన్ని సవరించడానికి తయారైందిఅంటే రాజ్యాంగ విరుద్ధమైన చట్ట సవరణ ద్వారా పరోక్షంగా కుల దురహంకారుల హత్యలను సైతం ప్రోత్సహిస్తోంది.ప్రభుత్వాలు రాజ్యాంగ విరుద్ధంగా చట్టాలు చేస్తే అడ్డుకోవడానికి కోర్టులు ఉన్నాయి

# పశ్చిమాసియాలో.. ధ్వంసకాండ

**ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ- 6**
**ప్రతీకారంతో రగిలిపోతున్న ఇరాన్**
**గల్ఫ్‌లోని యూఎస్ ట్యాంకర్, కువైట్ జలాల్లో చమురు ట్యాంకర్, ఒమన్ పోర్ట్‌పై క్షిపణుల దాడి**
**మన్ ఘటనలో ఇద్దరు భారతీయులు మృతి**
**అజర్‌బైజాన్‌పై ముమ్మరంగా దాడులు**
**హోర్ముజ్ జలసంధిలోకి - భారత్, చైనా నౌకలను అనుమతిస్తామని ప్రకటన**
**వివిధ నౌకల్లో చిక్కుకున్న 23 వేల మంది భారత సిబ్బంది**
**ఇరాన్‌పై ఇజ్రాయెల్ ముప్పేట దాడి**
**ఇరాన్ పాలన, సైనిక స్థావరాలను కూల్చడమే లక్ష్యమని వెల్లడి**
**టెహ్రాన్ ఎయిర్‌పోర్టులోని డిటెక్షన్ సిస్టమ్స్,ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు ధ్వంసం**
**గత ఆరు రోజుల దాడుల్లో ఇరాన్‌లో 1,230 మంది మృతి**



పశ్చిమాసియాలో యుద్ధం తీవ్రరూపం దాల్చింది. ప్రతీకారంతో ఇరాన్ పొరుగు దేశాల నౌకాశ్రయాలు లక్ష్యంగా క్షిపణి దాడులు ముమ్మరం చేసింది. అజర్‌బైజాన్‌పై విరుచుకుపడింది. విమానాశ్రయం, ఓ స్కూల్‌పై ఇరాన్ డ్రోన్లను ప్రయోగించింది. ఒమన్ గల్ఫ్‌లోని 'స్కైలైట్' ఆయిల్ ట్యాంకర్‌పై ఇరాన్ జరిపిన దాడిలో ఇద్దరు భారతీయులు మరణించారు. మరోవైపు అమెరికా, ఇజ్రాయెల్..
క్షిపణులతో టెహ్రాన్‌పై పెద్దఎత్తున దాడి చేశా యి. పేలుళ్లతో ఆ నగరం దద్దరిల్లింది. హెజుబుల్లా స్థావరాలు లక్ష్యంగా ఇజ్రాయెల్, లెబనాన్‌పై దాడులు కొనసాగిస్తున్నది. ఆయుధాలు విడనాడాలని లెబనాన్ ప్రభుత్వం చేసిన సూచనను హెజుబుల్లా సంస్థ తిరస్కరించింది.
ఇలాఉండగా, అమెరికా తన అణు క్షిపణి దూమ్స్‌డేను పరీక్షించింది.
ఇరాన్‌పై ఐదు వేల బాంబులు
మరో రెండు వారాల పాటు దాడులు చేస్తాం
ఇరాన్ పాలన, సైనిక స్థావరాలను కూల్చడమే మా లక్ష్యమని వెల్లడించిన ఇజ్రాయెల్
టెహ్రాన్ ఎయిర్‌పోర్టులోని డిటెక్షన్ సిస్టమ్స్, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు ధ్వంసం

### ఆపరేషన్ టెహ్రాన్‌గా 1000 మందికి పైగా అమెరికన్ సిబ్బంది

గత ఆరు రోజుల దాడుల్లో ఇరాన్‌లో 1,230 మంది మృతి
టెహ్రాన్, ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు ఉధృతం అవుతున్నాయి. ట్రెహాన్‌కు వ్యతిరేకంగా చేపట్టిన తమ ఆపరేషన్ కనీసం మరో రెండు వారాల పాటు కొనసాగొచ్చని ఇజ్రాయెల్ మిలిటరీ తెలిపింది. ఇరాన్ పాలన, దాని సైనిక స్థావరాలను కూల్చడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది. మరోవైపు ఘర్షణలు ప్రారంభమైన నాటి నుంచి బుధవారం వరకు తమ వైమానిక దళం ఇరాన్‌పై 5000కు పైగా బాంబులతో దాడులుచేసిందని ఇజ్రాయెల్ మిలిటరీ ప్రకటించింది. తమ దాడుల్లో వేలాది మంది ఇరాన్ సైనికులు మృతి చెందారని పేర్కొంది.

### టెహ్రాన్‌లోని అతిపెద్ద మిలిటరీబేస్‌పై 250 బాంబులు

టెహ్రాన్‌లోని అతిపెద్ద మిలిటరీబేస్‌పై ఇజ్రాయెల్ వైమానిక దళం బుధవారం దాడిచేసింది. 100కు పైగా యుద్ధవిమానాలతో దాదాపు 250 బాంబులను పేల్చింది. ఈ మిలిటరీ ప్రాంగణంలోనే ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) హెడ్‌క్వార్టర్స్, ఐఆర్‌జీసీ కుద్స్‌ఫోర్స్ హెడ్‌క్వార్టర్ వంటి కీలక ఆఫీసులు ఉన్నాయి. ఇజ్రాయెల్ దాడుల్లో ఇవన్నీ చాలా వరకు ధ్వంసమైనట్లు సమాచారం. ఇక టెహ్రాన్ ఎయిర్‌పోర్టులోని డిటెక్షన్ సిస్టమ్స్, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ఇజ్రాయెల్ దళాలు ధ్వంసం చేశాయి.

### దాడుల ప్రాంతాలను పంచుకున్న అమెరికా, ఇజ్రాయెల్

ఇరాన్‌లో ఎక్కడెక్కడ ఎవరు దాడులు చేయాలన్న వివరాలను అమెరికాతో పంచుకున్నట్లు ఇజ్రాయెల్ పేర్కొంది. పశ్చిమ, మధ్య ఇరాన్‌లోని మిలిటరీ స్థావరాలు, బాలిస్టిక్ క్షిపణి లాంచర్లపై ఇజ్రాయెల్ వైమానిక దళం దాడులు చేస్తోంది. అటు దక్షిణ ఇరాన్‌లోని క్షిపణి లాంచర్లను అగ్రరాజ్యం లక్ష్యంగా చేసుకుంది. ఈ ప్రాంతం నుంచి గల్ఫ్ దేశాల్లోని అమెరికా ఆర్మీ స్థావరాలను టెహ్రాన్ టార్గెట్ చేస్తోంది. దీంతో ఈ ఆపరేషన్ కోసం దాదాపు 1000 మందికి పైగా అమెరికన్ సిబ్బంది ఇజ్రాయెల్‌లో పనిచేస్తున్నారు.

### లెబనాన్‌పై భారీదాడులు

ఇజ్రాయెల్ దళాలు లెబనాన్ రాజధాని అయిన బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాలన్నింటినీ బలవంతంగా ఖాళీ చేయించాలని ఆదేశాల జారీతోపాటు అమెరికా ఇజ్రాయెల్ సైన్యం బాంబుల దాడి చేస్తూనే ఉన్నాయి. లెబనాన్ అంతటా దాడులను అమెరికా వైమానిక దళాలు ఉధృతం చేశాయి. ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడీఎఫ్) ప్రకారం, మొదటి దాడి తర్వాత అనేక అదనపు క్షిపణులను ప్రయోగించాయి. ఒకేసారి ఇటు ఇజ్రాయెల్, అటు ఇరాన్ నుంచి ఒక క్షిపణి, లెబనాన్‌లోని హిజ్బుల్లా స్థానాల నుంచి ఆరు క్షిపణులను ప్రయోగించారని ఐడీఎఫ్ తెలిపింది.కొద్దిసేపటి తర్వాత, ఇరాన్, హిజ్బుల్లా రెండోసారి ఒకే టైమ్‌లో దాడులను ప్రారంభించాయని పేర్కొంది. దాడులను మరింత తీవ్రతరం చేస్తూ, హిజ్బుల్లాతో కొనసాగుతున్న సరిహద్దు పోరాటం మధ్య తన దళాలు దక్షిణ లెబనాన్‌లోని కొన్ని ప్రాంతాలలోకి ప్రవేశించాయని ఇజ్రాయెల్ ధృవీకరించింది. ఇజ్రాయెల్, యూఎస్ దళాలు ఈ ప్రాంతం అంతటా ఇరాన్, హిజ్బుల్లాతో సంబంధం ఉన్న లక్ష్యాలపై దాడులు కొనసాగిస్తున్నందున సమన్వయంతో కూడిన దాడులు జరిగాయి.

లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడుల్లో కనీసం 72 మంది మరణించారని ఆ దేశ సామాజిక వ్యవహారాల మంత్రి హనీన్ సయీద్ తెలిపారు.నాటో సైనిక కూటమిలో సభ్యుడైన టర్కీ వైపు ఇరాన్ బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిన తర్వాత ఇరాన్‌కు ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. నాటో వైమానిక రక్షణ వ్యవస్థలు క్షిపణిని టర్కిష్ గగనతలంలోకి ప్రవేశించే ముందు అడ్డగించాయని టర్కిష్ అధికారులు తెలిపారు. 'మా భూభాగాన్ని, గగనతలాన్ని రక్షించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం.ఏవైనా శత్రు చర్యలకు ప్రతిస్పందించే హక్కు మాకు ఉంది' అని టర్కిష్ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. క్షిపణి సంఘటన తర్వాత, టర్కీ విదేశాంగ మంత్రి హకన్ ఫిడాన్ తన ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చితో కలిసి అధికారికంగా నిరసన వ్యక్తం చేశారు. అయితే ఇరాన్‌లో ఇప్పటివరకు జరిగిన ఈ దాడుల్లో (ఆరు రోజుల్లో) కనీసం 1,230 మంది మరణించినట్లు సమాచారం.భారీ పేలుళ్లతో ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ పోర్టు దద్దరిల్లింది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్(ఐఆర్‌జీసీ) నేవీ స్థావరంపై దాడి జరిగినట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ పేలుళ్లు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధికి సమీపంలో జరిగాయి. పేలుళ్ల వల్ల జరిగిన నష్టం ఇంకా తెలియలేదు.

### ఇరాన్ సుప్రీం ఎంపికలో నేను పాల్గొనాలి : ట్రంప్

ముదురుతున్న దాడులు, సంక్షోభం వేళ ఇరాన్ తదుపరి సుప్రీం నాయకుడిని ఎంచుకోవడంలో తాను తప్పక పాల్గొనాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆక్సియోస్‌తో మాట్లాడుతూ, ఇరాన్ తదుపరి సుప్రీం నాయకుడిని ఎంచుకోవడంలో తాను వ్యక్తిగతంగా పాల్గొనాల్సిన అవసరం ఉందని నమ్ముతున్నానని, వెనిజులాలో తన మునుపటి ప్రమేయానికి ఇది సమాంతరంగా ఉందని స్పష్టం చేశారు.ఎనిమిది నిమిషాల ఫోన్ కాల్లో, హత్యకు గురైన సుప్రీం నాయకుడు అలీ ఖమేనీ కుమారుడు మోజ్తాబా ఖమేనీ వారసుడు అని ట్రంప్ అంగీకరించారు, కానీ ఆ ఫలితం తనకు ఆమోదయోగ్యం కాదని ఆయన పేర్కొన్నారు. 'వారు తమ సమయాన్ని వృథా చేస్తున్నారు. ఖమేనీ కుమారుడు తేలికైనవాడు. వెనిజులాలో డెల్సీ లాగా నేను నియామకంలో పాల్గొనాలి' అని ట్రంప్ తెలిపారు.

## అమెరికా, ఇజ్రాయెల్‌తో పాటు ఆ దేశాల నౌకలపై కూడా దాడులు చేస్తాం




**హోర్ముజ్ జలసంధిని మూసివేసినట్లు ఇదివరకే ప్రకటించిన ఇరాన్**
**అమెరికా, ఇజ్రాయెల్, మిత్రదేశాల నౌకలు వస్తే లక్ష్యంగా చేసుకుంటామని స్పష్టీకరణ**
**యుద్ధ సమయంలో హోర్ముజ్‌ను నియంత్రించే హక్కు తమకు ఉందని వెల్లడి**

అమెరికా, ఇజ్రాయెల్, యూరప్‌తో పాటు వాటికి మద్దతు పలికే దేశాల నౌకలపై కూడా దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరికలు జారీ చేసింది. ఇజ్రాయెల్, అమెరికా తమ దేశంపై దాడులు చేస్తున్న నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిని మూసివేసినట్లు ఇరాన్ ఇప్పటికే ప్రకటించింది. దీనితో ఈ జలసంధికి ఇరువైపుల వేలాది నౌకలు నిలిచిపోయాయి. శ్రీలంక సమీపంలో ఇరాన్ యుద్ధ నౌకపై అమెరికా దాడి చేయడంతో అమెరికా ట్యాంకర్ లక్ష్యంగా ఇరాన్ దాడికి పాల్పడింది.తాజాగా, ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) ఇజ్రాయెల్, అమెరికాతో పాటు వారికి మద్దతు పలికే దేశాలను కూడా హెచ్చరించింది. ఆ దేశాలకు చెందిన నౌకలను హోర్ముజ్ జలసంధి మీదుగా అనుమతించేది లేదని స్పష్టం చేసింది. హెచ్చరికలను బేఖాతరు చేస్తే ఆ నౌకలు లక్ష్యంగా దాడులు చేస్తామని తెలిపింది. అంతర్జాతీయ చట్టం, సంబంధిత తీర్మానాలకు అనుగుణంగా యుద్ధ సమయంలో హోర్ముజ్‌ను నియంత్రించే హక్కు తమకు ఉందని తెలిపింది.ఈ క్రమంలో అమెరికా, ఇజ్రాయెల్, యూరప్‌తో పాటు వాటికి మద్దతిచ్చే దేశాల నౌకలను కూడా లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ తెలిపింది. చైనా జెండాలు ఉన్న నౌకలను అనుమతిస్తామని ఇరాన్ ఇప్పటికే స్పష్టం చేసింది. గల్ఫ్ దేశాల నుంచి భారత్, చైనా వంటి దేశాలకు హోర్ముజ్ జలసంధి మీదుగా చమురుతో పాటు పలు ఉత్పత్తులు రవాణా అవుతాయి.

## అసోంలో అదృశ్యమైన సుఖోయ్ యుద్ధ విమానం.. తీవ్రస్థాయిలో గాలింపు

**భారత వైమానిక దళానికి చెందిన సుఖోయ్ యుద్ధ విమానం అదృశ్యం**
**రాడార్‌తో సంబంధాలు తెగిపోవడంతో రంగంలోకి దిగిన గాలింపు బృందాలు**
**ఘటనను ధ్రువీకరించిన లెఫ్టినెంట్ కల్నల్ మహేంద్ర రావత్**
**విమానంలో ఎంతమంది ఉన్నారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది**



భారత వాయుసేనలో కీలకమైన సుఖోయ్ (ఎస్ యూ-30ఎంకెఐ) యుద్ధ విమానం అదృశ్యమవడం కలకలం రేపింది. రాడార్‌తో సంబంధాలు తెగిపోవడంతో విమానం ఆచూకీ గల్లంతైంది. ఈ విషయాన్ని గుర్తించిన వెంటనే అప్రమత్తమైన అధికారులు, విమానం ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.విమానం రాడార్ పరిధి నుంచి హఠాత్తుగా మాయమైందని, పైలట్ల రక్షణ కోసం వెంటనే సెర్చ్ అండ్ రెస్క్యూ మిషన్‌ను ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై లెఫ్టినెంట్ కల్నల్ మహేంద్ర రావత్ స్పందించారు. విమానం రాడార్ కాంటాక్ట్ కోల్పోయిన మాట వాస్తవమేనని, ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్లు ముమ్మరంగా సాగుతున్నాయని ఆయన వెల్లడించారు. మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు.సుఖోయ్ ఎస్ యూ-30ఎంకెఐ భారత వాయుసేనలో అత్యంత శక్తివంతమైన మల్టీ-రోల్ ఫైటర్ జెట్‌గా గుర్తింపు పొందింది. రష్యా నుంచి సేకరించిన ఈ విమానాలు సరిహద్దు రక్షణతో పాటు కీలకమైన ఆపరేషన్లలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి.అటువంటి అత్యాధునిక విమానం అదృశ్యం కావడం ఆందోళన కలిగిస్తోంది.ప్రస్తుతం విమానంలో ఎంతమంది సిబ్బంది ఉన్నారు? ప్రమాదం ఎక్కడ జరిగి ఉండవచ్చు? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. సిబ్బందిని సురక్షితంగా గుర్తించేందుకు వైమానిక దళం అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. దీనికి సంబంధించిన మరిన్ని అప్‌డేట్స్ తెలియాల్సి ఉంది.

